సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్
శనివారం 15 జూన్ 2024
పేజీలు : 11

### అమ్మ ఆదర్శ పాఠశాలలో

# పెండింగ్ పనులను పూర్తి చేయాలి

**-వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూన్ 14): అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనులు ఎక్కడైతే పెండింగ్ ఉన్న పనులు రెండు రోజుల్లో పూర్తి చేయాలని, ప్రతి స్కూల్ విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ చెయ్యాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అధికారులకు ఆదేశించారు. శుక్రవారం టేలి కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ, అమ్మ ఆదర్శ పాఠశాలల పెండింగ్ ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ముఖ్యంగా మిషన్ భగీరథ సర్వే పనులు టీమ్లను ఏర్పాటు చేసి త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఇంకా పూర్తి కాని అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన త్రాగు నీరు ,మైనర్, మేజర్ రిపేర్స్, టాయిలెట్స్, విద్యుదీకరణ, టాయిలెట్స్ ఏర్పాటు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. మిగతా 2లో

### గురుకుల పాఠశాలలను జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి

# ఆకస్మిక తనిఖీ

★విద్యార్థుల ఆహారం, ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి ★బీసీ వేల్ఫేర్‌లో భోజనశాల అపరిశుభ్రంపై చైర్‌పర్సన్ ఆగ్రహం





కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 14): ప్రభుత్వం విద్యాభివృద్ధికి విశేష కృషి చేస్తుందని గురుకుల ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యా, ఆహారం,ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ తీగల అనితాహరినాథ్‌రెడ్డి సూచించారు. శుక్రవారం కందుకూరు మండలంలోని మహాత్మ జ్యోతి బాపూలే బీసీ బాలుర పాఠశాల, సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల,కళాశాలలను అకస్మిక తనిఖీ చేశారు. 2024-2025 విద్యా సంవత్సరం పునః ప్రారంభం అయిన సందర్భంగాగురుకుల పాఠశాలలను త నిఖీ చేసినట్లు ఆమె తెలిపారు. వసతి గృహాలలో విద్యార్థులు భోజనం చేసే డైనింగ్ హాల్, బాత్ రూమ్‌లను పరిశీలించారు. మిగతా 2లో

### పెండింగ్ దరఖాస్తులను

# పూర్తి చేయాలి

★ కలెక్టర్లను ఆదేశించిన సీసీఎల్ ఏ కమిషనర్ నవీన్ మిట్టల్




వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జూన్ 14)ః ధరణి మా డ్యూల్స్‌లో ఉన్న పెండింగ్ దరఖాస్తులను ప్రాధాన్యత పరంగా అన్ని స్థాయిలో పెండింగ్ ఉన్న దరఖాస్తులను త్వరి తగతిన పూర్తి చేయాలని సీసీఎల్ ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ కలెక్టర్లకు ఆదేశించారు. శుక్రవారం వి.సి మీటింగ్ హాల్లో సిసిఎల్ ఏ కార్యాలయం నుండి సీసీఎల్ఏ కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి , అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, ఆర్డీవోలు, మండల తహసీల్దార్ లు పాల్గొన్నారు. మిగతా 2లో



### విత్తనాలు, పురుగుమందులు కొనుగోలు చేసిన రైతులకు విధిగా రశీదులివ్వాలి

★ఆమనగల్లులో విత్తనడీలర్ల షాపులను తనఖీ చేసిన మండల వ్యవసాయాధికారిణి అరుణకుమారి



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూన్ 14): వానాకాలం పంటల సాగు ఆరం భమవుతున్న ప్రస్తుత తరుణంలో ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసిన రైతులందరికి విధిగా రశీదులివ్వాలని ఫర్టిలైజర్ షాపుల నిర్వాహకులను ఆమనగల్లు మండల వ్యవసాయాధికారిణి డి.అరుణకుమారి ఆదేశించారు. నకిలీ విత్తనాలు, పురుగు మందులు రైతులకు అంటగట్టాలని చూసే డీలర్లపై ప్రభుత్వం కఠినవైఖరి అవలంభిస్తుందని ఆమె హెచ్చరించారు.ఆమనగల్లు పట్టణంలోని సూర్య అగ్రిషాపు, వాసవి ఫర్టిలైజర్స్, నాగార్జున ఆగ్రో కెమికల్స్, వాసుదేవ ట్రేడర్స్, మహేంద్ర ఫర్టిలైజర్స్, మనగ్రోమోర్ షాపులను శుక్రవారం మండల వ్యవసాయాధికారిణి అరుణకుమారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా విత్తనాలు, పురుగుమందుల నిల్వలు, రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వ్యవసాయశాఖ ద్వారా అనుమతి పొందిన విత్తనాలు, పురుగు మందులను మాత్రమే డీలర్లు విక్రయించాలని, అనుమతిలేకుండ ఎలాంటి విత్తనాలు, పురుగుమందులు అమ్మినా కఠినచర్యలు చేపట్టడంతో పాటు డీలర్ల లైసెన్స్‌లు రద్దు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం డీలర్ల దగ్గర విత్తనాలు, ఎరువులు, పురుగుమందులకు సంబంధించిన ఇన్ వాయిస్‌లు, రికార్డులు తనిఖీ చేసి విత్తన శాంపిల్‌లు సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి అరుణకుమారి వెంట ఆధీకృత డీలర్లు సురేష్, రవి, చంద్రశేఖర్, జంగయ్య, రాజేష్, వ్యవసాయశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధరణి సమస్యలకు చెక్

▶▶ కలెక్టర్లకు నవీన్ మిట్టల్ కీలక ఆదేశాలు ▶▶ మండల పరిధిలో ధరణి, ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి ▶▶ మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 14)ః రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ధరణి పెండింగ్ దరఖాస్తులను వీలైనంత త్వరలోపరిష్కరించాలని కలెక్టర్లకు భూపరిపాలన ప్రధాన కమిషనర్(సీసీఎల్ఏ) నవీన్ మిట్టల్ ఆదేశాలు జారీ చేశారు. ధరణి సమస్యలపై శుక్రవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈనెలాఖరులోగా వీలైనన్ని దరఖాస్తులు పరిష్కరించాలని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, ఆర్డీవోలు, మండల తహసీల్దార్ లు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఘాట్ కేసర్ , మూడు చింతలపల్లి, గండి మైసమ్మ, కీసర, షామీర్ పెట్,మేడ్చల్ మండలంలోని ధరణి మాడ్యూల్స్ లో పెండింగ్ ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కమిషనర్ కలెక్టర్ నుఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను కూడా వెంటనే పరిష్కరించాలని తెలిపారు. కార్యాలయ స్థాయిలో పరిశీలన చేసి వాటిని క్షేత్రస్థాయిలో విచారించి పరిష్కరించాలన్నారు. జిల్లా లో తహసీల్దార్, ఆర్ డి ఓ,అదనపు కలెక్టర్ అన్ని స్థాయిలో ప్రాధాన్యత పరంగా దరఖాస్తులను ప్రతిరోజు మానిటర్ చేస్తూ డిస్పోజల్ చేయాలన్నారు. అనంతరం ఆర్ డి ఓ, తహసీల్దార్ తో కలెక్టర్ మాట్లాడుతూ... మండల పరిధిలో ఉన్న ధరణి , ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని మండల తహ సీల్దార్ లను ఆదేశించారు. డబల్ డిజిటల్ లో ఉన్న పెండింగ్ దరఖాస్తులను కూ డా పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ధరణి సమస్యలను... యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలి

## మూడు, నాలుగు రోజుల్లో పూర్తి అవ్వాలి
## తహశీల్దార్లు, ఆర్డీవోలకు కలెక్టర్ ఆదేశాలు



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జూన్ 14) : రాష్ట్ర భూపరిపాలనా విభాగం ప్రధాన కమిషనర్ నవీన్ మిట్టల్ శుక్రవారం సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్సు ద్వారా ధరణి పెండింగ్ దరఖాస్తులు, ప్రజావాణిలో భూసంబంధిత అంశాలపై దరఖాస్తుదారులు సమర్పించిన అర్జీలపై చేపట్టవలసిన చర్యలు తదితర అంశాల పై జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర భూపరిపాలనా విభాగం ప్రధాన కమిషనర్ నవీన్ మిట్టల్ తో కలిసి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ.. ధరణిలో వివిధ మాడ్యూల్స్ కింద దాఖలైన దరఖాస్తులను తక్షణమే పరిశీలిస్తూ, యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని ఆదేశించారు. ఆయా దరఖాస్తులకు సంబంధించి ఇప్పటికే క్షేత్ర స్థాయి పరిశీలన పూర్తయిన వాటిని మూడు, నాలుగు రోజుల్లో పరిష్కరించాలని, ఏ ఒక్క దరఖాస్తు కూడా పెండింగ్‌లో లేకుండా వారం వ్యవధి లోపు అన్నింటినీ పరిష్కరించాలని స్పష్టమైన గడువు విధించారు. అపరిష్కృతంగా ఉన్న ధరణి దరఖాస్తులు, సత్వరమే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత ఆర్డీఓలు, తహసీల్దార్లను కలెక్టర్ ఆదేశించారు. ఆర్డీఓ, తహసీల్దార్ లాగిన్లలోని పెండింగ్ దరఖాస్తులను వెంట వెంటనే పరిశీలిస్తూ క్లియర్ చేయాలన్నారు. అలసత్వానికి ఏమాత్రం తావు లేకుండా, దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అదే విధంగా ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం "ప్రజా భవన్" లో రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాకు సంబంధించిన అర్జీలను కూడా వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. అర్జీలపై చేపట్టిన చర్యల గురించి దరఖాస్తుదారునికి వివరాలు తెలియజేయడంతోపాటు, వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్లో పొందుపర్చాలని అన్నారు. అర్జీలపై తక్షణమే స్పందిస్తూ, సమస్యలను పరిష్కరించడం ద్వారా ప్రజావాణి కార్యక్రమం పట్ల ప్రజల్లో మరింత నమ్మకాన్ని పెంపొందింపజేయాలని తెలిపారు. ప్రజావాణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం కోసం చేపడుతున్న చర్యలకు సంబంధించి రోజువారీగా తనకు నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా నుండి అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డి, ఆర్డీఓలు సాయిరాం, అనంత్ రెడ్డి, సూరజ్ కుమార్, వెంకట్ రెడ్డి, తహసీల్దార్లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ వేడుకలకు సిద్ధంగా ఉండాలి

### నార్సింగి మున్సిపల్ కమిషనర్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 14) : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో బక్రీద్ వేడుకలలో వ్యర్థాలు పడకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మున్సిపాలిటీ కమిషనర్ అన్నారు. మున్సిపాలిటీ మున్సిపల్ సానిటేషన్ జవాన్లకు బక్రీద్ వేడుకల నేపథ్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలో బక్రీద్ వేడుకలకు సిద్ధంగా ఉండాలన్నారు. ఎక్కడ వ్యర్థ పదార్థాలు పడేయకుండా చూసుకోవాలన్నారు. మున్సిపల్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 14) : నార్సింగి మున్సిపాలిటీలో బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఖానాపూర్ ప్రభుత్వ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్, కౌన్సిలర్ అమరేందర్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ చిన్నారులను బడిలో చేర్పించాలన్నారు. కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలకు విద్యార్థులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, ఆశావర్కర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలను జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి ఆకస్మిక తనిఖీ





**మొదటిపేజీ తరువాయి...** పరిసరాలు ఎప్పటి కప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. బైరాగిగూడలోని బీసీ వెల్ఫేర్ హాస్టల్‌లో డైనింగ్ హాల్ అపరిశుభ్రంగా ఉండడంతో చైర్‌పర్సన్ పాఠశాల ప్రిన్సిపల్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌లో పరిశుభ్రతను చూసి అభినందించారు. విద్యార్థినుల ప్రయోగ శాలను సందర్శించి ఏరకమైన ప్రయోగాలు చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. తగరతిలో విద్యార్థుల సమస్యలను అడిగారు. 640 మంది విద్యార్థినులు ఉన్నారని, ఫర్నీచర్ సదుపాయం లేదని విద్యార్థులు తెలిపారు. పదవ తరగతి ఎంత శాతం ఉత్తీర్ణత సాధించారని అనితారెడ్డి అడిగి తెలుసుకున్నారు. 98 శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపల్ వివరించారు. విద్యలో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధతో బోధించాలని ఆమె చూసించారు. వంట శాలలో ఆహార వస్తువులను పరిశిలించి నాణ్యమైన వస్తువులు వాడాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకరావాలని అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని చైర్‌పర్సన్ అనితారెడ్డి హామీ ఇచ్చారు. ఆమె వెంట ఎంపీపీ మంద జ్యోతి పాండు, జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, ఎంపీడీవో సరిత, ఇంచార్జీ ఎంఈవో మనోహర్, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్స్ శ్రీలక్ష్మి, నాగభూషణం, నాయకులు సరికొండ మల్లేష్, పాండు, ఆనేగౌని పాండు గౌడ్, గుండ్ర సుధాకర్‌రెడి, సరికొండ జగన్, వీరా రెడ్డి, ఎస్టీ సెల్ అధ్యక్షుడు విస్లావత్ శ్రీనునాయక్, బాలు నాయక్, కందడి శ్రీశైలం, వెంకటేష్, తదితరులు ఉన్నారు.

# విద్య ద్వారానే గుర్తింపు



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జూన్ 14) : విద్య ద్వారానే సమాజంలో గుర్తింపు లభిస్తుందని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ప్రజ్ఞ హై స్కూల్, ఆమన్ గల్, ఫాతిమా హై స్కూల్, కొత్తూరు నందు 3, 5 ,8 వ తరగతుల్లో గిరిజన బాలురు, బాలికల ఎంపిక కోసం లక్కీ డ్రా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ లక్కీ డ్రా లో విజేతగా నిలిచిన చిన్నారులను అభినందించారు. విద్యార్థులు ఇష్టపడి చదివి అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. మూడవ తరగతిలో 45 సీట్లు ఉండగా 39 మంది విద్యార్థులు దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. ఐదవ తరగతిలో 22 సీట్లకు గాను 58 మంది విద్యార్థులు, 8వ తరగతిలో 22 సీట్లకు గాను 40 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. మొత్తం 89 సీట్లకు గాను 137 మంది విద్యార్థిని, విద్యార్థులు దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. వీరిలో 44 మందిని లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేపట్టారు. 137 మంది విద్యార్థిని, విద్యార్థులు దరఖస్తు చేసుకోగా 83 మంది విద్యార్థిని, విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రామేశ్వరి దేవి, సంబంధిత అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

### అమ్మ ఆదర్శ పాఠశాలలో

# పెండింగ్ పనులను పూర్తి చేయాలి

**మొదటిపేజీ తరువాయి...** బడిబాట, టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్ ప్రభుత్వ పాఠశాలల్లో సమూలమైన మార్పులు తెచ్చేందుకు చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాలలలో చేపట్టిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. బడి బాట కార్యక్రమం క్రింద ముఖ్యంగా బడి ఈడు పిల్లలు బడిబాట పట్టేలా ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎంపిడిఓలు , ఎంఇఓలు, ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్లు ,అంగన్వాడి సూపర్వైసర్లు, ఏపిఎంలు, సిసిలు, మండల ప్రత్యేక అధికారులు బడి ఈడు పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో పెద్ద ఎత్తున చేరేటట్లు ఎంఇఓలు, ప్రధానోపాధ్యాయులు చూడాలన్నారు. అదేవిధంగా పాఠశాలల ప్రారంభం రోజున టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్, యూనిఫామ్స్ ప్రతి స్కూల్ లో పంపిణీ చేసి కార్యక్రమాన్ని విజయవంతగా నిర్వహించి నందుకు అభినందనలు తెలిపారు. ఈ టేలి కాన్ఫరెన్స్ లో డిఆర్డిఎ శ్రీనివాస్, డిఈఓ రేణుకదేవి, ఏంపిడిఓలు, జిల్లా అధి కారులు, ప్రత్యేక అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### పెండింగ్ దరఖాస్తులను

# పూర్తి చేయాలి

**మొదటిపేజీ తరువాయి...** జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని మండలాల లోని ధరణి మాడ్యూల్స్ లో పెండింగ్ ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కమిషనర్ ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను కూడా వెంటనే పరిష్కరించాలని తెలిపారు. కార్యాలయ స్థాయిలో పరిశీలన చేసి వాటిని క్షేత్రస్థాయిలో విచారించి పరిష్కరించాలన్నారు. జిల్లా లో తహసీల్దార్, ఆర్ డి ఓ,అదనపు కలెక్టర్ అన్ని స్థాయిల లో ప్రాధాన్యత పరంగా దరఖాస్తులను ప్రతిరోజు మానిటర్ చేస్తూ డిస్పో జ ల్ చేయాలన్నారు. అనంతరం ఆర్ డి ఓలు తహసీల్దార్‌లతో కలెక్టర్ మాట్లాడుతూ మండల పరిధిలో ఉన్న ధరణి, ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పూర్తి చేయాలని మండల తహసీల్దార్ లకు ఆదేశించారు. డబల్ డిజిటల్ లో ఉన్న పెండింగ్ దరఖాస్తులను కూడా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓలు వాసు చంద్ర, శ్రీనివాస్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# చర్మవ్యాధి తీవ్రమైందనే మనోవేదనతో పోలీసు ఉద్యోగిని ఆత్మహత్య

గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 14) : చర్మవ్యాధి రోజురోజుకు పెరుగుతుందనే మనోవేదనకు గురైన ఓ పోలీసు ఉద్యోగిని తాను నివాసం ఉంటున్న అపార్టుమెంట్ పై నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన నార్సింగి పోలీసుస్టేషన్ పరిధిలో కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని మైహోం అవతార్ గేటెడ్ కమ్యూనిటీలో నివాసం ఉంటున్న అనురాధ(38) పోలీసు కమాండ్ కంట్రోల్ రూంలో సీనియర్ అసిస్టెంగా విధులు నిర్వహిస్తుంది. ఆమె భర్త జనార్దన్ ప్రభుత్వ ఉపాధ్యాయుడు, ఆమెకు ఓ పాప, బాబు ఉన్నారు. కాగా ఆమె గత కొంతకాలంగా చర్మపూత వ్యాధితో బాధపడుతుంది. ఇటివల వ్యాధి తీవ్రత బాగా పెరగడంతో అనురాధ మనోవేదనకు గురైంది. గతంలోనూ ఆత్మహత్యాయత్నం చేసింది. ఈ క్రమంలో శుక్రవారం తాను నివాసం ఉంటున్న 14 వ అంతస్తు నుంచి కిందికి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సే కరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# భూ వివాదంలో ఎమ్మెల్యే మల్లారెడ్డిపై కేసు నమోదు

### మల్లారెడ్డి అల్లుడు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిపై కేసు నమోదు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 14) : భూ వివాదంలో మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పై పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదయింది. ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఆయన అల్లుడు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి లపై ఐపీసీ 447, 427, 341, 353, 152 147, 149 సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. సాఫ్ట్ వేర్ ఇంజనీర్ షేరి శ్రీనివాస్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎమ్మెల్యేల మీద పోలీసులు కేసు నమోదు చేశారు.

**ఎమ్మెల్యేల మెడకు చుట్టుకున్న సుచిత్ర భూవివాదం :**

సుచిత్ర భూ వివాదంపై చామకుర మల్లారెడ్డి ఆయన అల్లుడు మర్రి రాజశేఖర్ రెడ్డి మెడకు చుట్టుకుంది. సుచిత్ర పరిధిలోని సర్వే నెంబరు 82లో గల 2.10 ఎకరాల స్థలం మాది అంటే మాదే అని ఎమ్మెల్యే మల్లారెడ్డి వర్గంతో పాటు మరో వర్గం మధ్య గొడవ జరిగిన విషయం విధితమే. సుచిత్ర ఏరియాలో వందల కోట్లు విలువ చేసే 2.10 ఎకరాల స్థలం మాదేనంటూ మే 18న మాజీ కార్మిక శాఖ మంత్రి, ప్రస్తుత మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డితో పాటు ఆయన అల్లుడు మల్కాజిగిరిఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిలు హంగామా చేశారు. వివాదాస్పద స్థలంలో ఉన్న ఫెన్సింగ్ ను తొలగించారు. ఆ సమయంలో మరో



మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి



మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

వర్గం అక్కడే ఉండడంతో ఇరు వర్గాల మధ్య ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నా యి. పోలీసులు సదరు స్థలానికి చేరుకుని మల్లారెడ్డితో పాటు ఆయన అల్లుడు రాజశేఖర్ రెడ్డిని మరికొందరిని అదుపులోకి తీసుకున్నారు.

**33 గుంటల భూమికి కబ్జా చేసిన ఎమ్మెల్యే మల్లారెడ్డి :**

సుచిత్ర పరిధిలోని సర్వే నెంబర్ 82లో ఉన్న 33 గుంటల స్థలాన్ని మాజీమంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకుర మల్లారెడ్డి ఆయన అల్లుడు మర్రి రాజశేఖర్ రెడ్డి కబ్జా చేశారని రెవెన్యూ అధికారులు తేల్చారు. ఈ మేరకు మేడ్చల్ కోర్టుకు నివేదిక అందజేసి సైబరాబాద్ పోలీసులకు సర్వే రిపోర్ట్ పంపించారు. అయితే మల్లారెడ్డి మాత్రం దశాబ్ద కాలంగా ఇది మా భూమి అంటూ వాదిస్తున్నారు.

## పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి

### పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి



మురికి కాలువలు శుభ్రం చేస్తున్న సఫాయి కార్మికులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 14): పరిసరాలు పరిశుభ్రతకు ప్రతి ఒక్కరు ప్రాధాన్యం ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని పంచాయతీ సపాయి కార్మికుల చేత మురికి కాలువలను శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అంటువ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రను పాటిస్తూ పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం



చిన్నారులచే అక్షరాభ్యాసం చేయిస్తున్న టీచర్ సునీత.

ఘట్కేసర్, మేజర్ న్యూస్(జూన్, 14):ఘట్కేసర్ లోని అంగన్వాడి సెంటర్ -9లో బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. నూతనంగా చేరిన చిన్నారులకు టీచర్ సునీత అక్షరాభ్యాసం చేయించారు. అంతకుముందు సరస్వతీ దేవి చిత్రపటానికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మదన్ మోహన్, ఉపాధ్యాయినీలు రాధిక, సంధ్య, పద్మ, ఆయా శివరంజని, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రమాదంగా మారిన రోడ్డు

- ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళనలో వాహనదారులు
- పట్టించుకోని సంబంధిత శాఖ అధికారులు
- ప్రమాదం జరగకముందే సమస్య పరిష్కరించాలని ప్రయాణికుల విన్నపం

మేడ్చల్, మేజర్ న్యూస్ (జూన్ 14) : ప్రమాదం ఎప్పుడు ఎటు నుంచి వస్తుందో తెలియదు కానీ ప్రమాదం జరుగుతదని తెలిసి జాగ్రత్త పడకపోవడం మాత్రం తప్పే. ఇందుకు ఉదాహరణనే మేడ్చల్ మండలంలోని డబిల్ పూర్ గ్రామం నుంచి నూతనకల్ కు గ్రామానికి వెళ్లే దారిలో ఇస్కాన్ దేవాలయం సమీపంలో కల్వర్టు వద్ద రోడ్డు గుంత పడి నెలలు గడుస్తున్న, ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోవాల్సిన సంబంధిత శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పట్ల ప్రయాణికులు, ద్విచక్ర వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం వందలాది మంది ప్రయాణికులు ఇదే రోడ్డుపై నిత్యం రాకపోకలు సాగిస్తున్నారు. గతంలో పదుల సంఖ్యలో ప్రమాదాలు జరిగి తీవ్ర గాయలపాలయ్యారు. ముఖ్యంగా రాత్రి వేళలో గుంత కనిపించక ద్విచక్ర వాహనదారులు



ప్రమాదకరంగా మారిన గుంత

ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇదిలా ఉంటే మరిన్ని ప్రమాదాలు జరగక ముందే సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి రోడ్డుకు మరమ్మత్తులు చేయాలని సంబంధిత అధికారులను ద్విచక్ర వాహనదారులు కోరుతున్నారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో వర్షం నీటితో గుంత పెద్దగా మారితే వందలాది రాకపోకలు నిలిచిపోతాయని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

### పాత బకాయి చెల్లించకుంటే

## క్రిమినల్ కేసు పెడతాం

### వి.రాములు, కమీషనర్ గుండ్లపోచంపల్లి

మేడ్చల్, మేజర్ న్యూస్ (జూన్ 14) :

గతంలో తై బజార్ వేలం పాట పాడి టెండర్ ను దక్కించుకున్న గుండ్లపోచంపల్లికి చెందిన బేరి శంకర్ గుండ్లపోచంపల్లి పురపాలక సంఘానికి చెల్లించాల్సిన రూ.తొమ్మిది లక్షల అరవై వేలు ఇప్పటివరకు చెల్లించలేదని కమీషనర్ వి.రాములు తెలిపారు. 2023 మే 1 నుంచి 2024 మార్చి 31 వరకు తై బజార్ టెండర్ ను బేరి శంకర్ రూ. పదిహేను లక్షల 10 వేలకు తై బజార్ ను దక్కించుకున్నాడు. అడ్వాన్స్ కింద రూ.లక్ష విడతల వారీగా మరో రూ.నాలుగు లక్షల యాభై వేలు మాత్రమే చెల్లించాడు. మిగిలిన రూ. తొమ్మిది లక్షల అరవై వేలు చెల్లించాల్సి ఉన్నా స్పందించడం లేదని ఇప్పటికే నోటీసులు అందజేశామని ఇప్పటికైనా డబ్బులు చెల్లించకపోతే క్రిమినల్ కేసు పెడతామని కమీషనర్ వి.రాములు తెలిపారు.

## అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న



ఘట్కేసర్, మేజర్ న్యూస్(జూన్, 14):ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని ఘట్కేసర్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా శిబిరం ఇన్చార్జ్ మహేందర్ మాట్లాడుతూ క్షతగాత్రుల ప్రాణాలను కాపాడడానికి ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని, రక్తదానం అన్ని దానాలకెల్ల మిన్న అని అన్నారు. రక్తదానం ఇతరుల ప్రాణాలు కాపాడుతుందన్నారు. కార్యక్రమంలో మన్నెంరాజ్ కుమార్ ముదిరాజ్, వీరబాబు, వెంకన్న తదతరులు పాల్గొన్నారు.

## తైబజార్ కోసం వేలంపాట

### - రూ.7లక్షలకు తైబజార్‌ను దక్కించుకున్న మల్లికార్జున్



వేలం పాట నిర్వహిస్తున్న దృశ్యం

మేడ్చల్, మేజర్ న్యూస్ (జూన్ 14) : గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం కార్యాలయంలో శుక్రవారం తై బజార్ వసూళ్ళ హక్కును బహిరంగ వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో గుండ్లపోచంపల్లికి చెందిన డప్పు మల్లికార్జున్, సుంకు రమేష్, కొయ్యాడ మల్లేష్ లు పాల్గొన్నారు. చివరకు డప్పు మల్లికార్జున్ రూ. ఏడు లక్షల రెండు వేలకు గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం తైబజార్ ను దక్కించుకున్నారు. ఈ తైబజార్ గడువు 9 నెలల 15 రోజుల వరకు ఉంటుందని మూడు నెలల అడ్వాన్స్ చెల్లించిన తరువాత వర్క్ ఆర్డర్ జారీ చేస్తామని గుండ్లపోచంపల్లి కమిషనర్ వి.రాములు తెలిపారు. ఇట్టి బహిరంగ వేలం పాటలో వైస్ చైర్మన్ దామన్నగారి ప్రభాకర్, కౌన్సిలర్లు బేరి బాలరాజు, అమరం జైపాల్ రెడ్డి, అమరం హేమంత్ రెడ్డి, పురపాలక సంఘం మేనేజర్, సిబ్బంది, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# కల్తీ పాలు తయారు చేస్తున్న వ్యక్తి రిమాండ్

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జూన్ 14) : అక్రమ సంపాదన కొరకు గేదెలకు అధికంగా పాలు ఇచ్చేందుకు విషపూరిత ఇంజెక్షన్‌లు ఇవ్వటంతో పాటు కల్తీ పాలను తయారు చేస్తున్న ఓ వ్యక్తిని అరెస్టు చేసిన ఘటన పోచారం ఐటీ కారిడార్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోచారం ఐటీసీ ఇన్‌స్పెక్టర్ రాజు వర్మ తెలిపిన ప్రకారం...పోలీసు స్టేషన్ పరిధి చౌదర్‌గూడా పంచాయతీ మక్త గ్రామానికి చెందిన కొత్త సత్తిబాబు(32) తన పశువుల పాకలో గేదలు, ఆవులకు ఇంజెక్షన్లు ఇవ్వడంతో పాటు కల్తీ పాలను తయారు చేస్తున్నట్లు సమాచారం అందటంతో ఎస్సై బి.నాగేశ్వరరావు సిబ్బందితో కలిసి శుక్రవారం ఉదయం దాడి జరిపారు. గేదెలకు ఇస్తున్న షేప్ ఇంజక్షన్ 200 ఎంఎల్ 17 బాటిల్స్, దోల్ పూర్ ఫ్రెష్ మిల్క్ పౌడర్ 1 కేజీ ప్యాకెట్లు గల రెండు బ్యాగులను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు అనారోగ్యానికి కారణమయ్యే ఇంజక్షన్ వాడడంతో పాటు కల్తీ పాలను తయారు చేస్తున్ననందున అరెస్టు చేసి పోలీసులు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య : జిల్లా విద్యాధికారి సుశీందర్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూన్14): ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగై న విద్యను అంధిస్తున్నామని జిల్లా విద్యాధికారి సుశీందర్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల (బాలికల)అవరణలో బడిబాట కార్యక్రమంలోభాగంగా ఎంఈవో కృష్ణయ్య ఆధ్వర్యంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఈవో సుశీందర్ మాట్లాడుతూ....ఉన్నత విద్యార్హతలు, సుశిక్షితులైన ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తారని తెలియజేస్తూ తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని పిలుపునిచ్చారు. ప్రతిరోజు తల్లిదండ్రులు పాఠశాల నుండి ఇంటికి వచ్చిన తర్వాత విద్యార్థులు ఏ విధంగా చదువుతున్నారు అన్న విషయాన్ని ఒకసారి పరిశీలిస్తే, తమ పిల్లలు ఏ స్థాయిలో ఉన్నారో తెలుసుకోగలుగుతారని.. తద్వారా తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు ఆ విషయాన్ని తెలియజేయడం ద్వారా పిల్లలకు నాణ్యమైన విద్య అందించబడుతుందని తెలియజేశారు. అధిక ఫీజులు వసూలు చేసే పాఠశాలలో చేర్పించి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవద్దని, తమ పిల్లల మీద కొంత శ్రద్ధ చూపిస్తే విద్యార్థులు అద్భుతాలు సృష్టించగలరని తెలియజేశారు. అనంతరం అధికారులు ఉపాధ్యాయులు చిన్నారులకు పలకలపై అక్షరాలు రాయించి అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ ఎంపీపీ సునిఆంధ్యానాయక్, మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి శైలజా రెడ్డి, మండల నోడల్ ఆఫీసర్ కస్నా నాయక్ , మహేశ్వరం 1 ఎంపీటీసీ పోతర్ల సుదర్శన్ యాదవ్, శ్రవణ్ ,ప్రధానోపాధ్యాయులు శంకరయ్య, రాములు, యాదయ్య ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘ నాయకులు వీరమల్లేష్, జానకిరామ్, ఆనంద్ కుమార్,అంగన్వాడి కార్యకర్తలు, తల్లిదండ్రులు చిన్నారులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి : ఎంపీటీసీ సభ్యులు సురేష్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 14): ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి ఎంతో అవసరమని ఎంపీటీసీ సభ్యులు జి.సురేష్ తెలిపారు. శుక్రవారం మండంలోని బాచుపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రొపెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా అక్ష్యరాభ్యాసం,విద్యార్థులకు ఉచిత పాఠ్య, రాత పుస్తకాలు, ఏకరూప దుస్తులను ఎంపీటీసీ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ తుమ్మ లుషమ్మతో కలిసి అందజేశారు. ఈసందర్భంగా సురేష్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాశాలలో మౌలికవసతులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యా బోధన జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందాలనే ప్రభుత్వం తగిన ప్రోత్సాహకాలు అందింస్తున్నదని పేర్కొన్నారు. సమాజంలో యువకులు, ఉద్యోగులు పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫీజుల కోసం వేధిస్తున్న విద్యాసంస్థల భరతం పడుతాం : ఏబీవీపీ నాయకులు




చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 14)ఃఫీజుల కోసం విద్యార్థులను, తల్లిదండ్రులను వేధిస్తున్న విద్యాసంస్థల భరతం పడుతామని ఏబీవీపీ చేవెళ్ల నగర కార్యదర్శి మహిపాల్ హెచ్చరించారు. పాఠశాలల యాజమాన్యాల తీరును నిరసిస్తూ శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో నిరసన తెలిపి ఎంఈవోకు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల యాజమాన్యాలు అక్రమంగా పాఠ్యాపుస్తకాలు, అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. జీవో నెం.1 ప్రకారం లాభాపేక్ష లేకుండా విద్యాసంస్థలు పనిచేయాలని సుస్పష్ట ఆదేశాలు ఉన్న కార్పోరేట్, ప్రైవేట్ పాఠశాలలు పాటించడం లేదన్నారు. ధనార్జనే ధ్యేయంగా డొనేషన్స్, స్పెషల్ ఫీజులు, బస్సు, యూనిఫాం, అడ్మిషన్ ఫీజుల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులను మానసికంగా వేధిస్తున్నారని ఆరోపించారు. జీవో 91 ప్రకారం కార్పోరేట్, ప్రైవేట్ పాఠశాలలు, టెక్నో, ఈటెక్నో, డీజీ, టాలెంట్, ఓలింఫియాడ్ బ్రాండ్ పేరుతో విద్యాసంస్థలు నడపాలని చెప్పుతున్న కార్పోరేట్, ప్రైవేట్ పాఠశాలలు పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. ఇప్పటికైన రాష్ట్ర విద్యాశాఖ అధికారులు స్పందించి అధిక ఫీజులు, పాఠ్యాపుస్తకాలు విక్రయిస్తున్న కార్పోరేట్, ప్రైవేట్ పాఠశాలల గుర్తింపును రద్దు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఏబీవీపీ సభ్యులు రాఘవేందర్, ప్రశాంత్, ఉదయ్, శివ తదితరులు ఉన్నారు.

# ఆంక్షల రుణమాఫీ అవసరం లేదు అందరికీ రుణమాఫీ వర్తించేలా చూడాలి

**- రాష్ట్ర ప్రభుత్వం మీరు ప్రకటించిన రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలి**

**- కేశంపేట మండలం బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు గోగు వెంకట్ నారాయణరెడ్డి**



కేశంపేట్ మేజర్ న్యూస్ (జూన్ 14): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న రైతులందరికీ పంట రుణమాఫీ గతంలో రాజశేఖర్ రెడ్డి కెసిఆర్ గారి ప్రభుత్వం చేసిన విధంగానే రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేసే విధంగా ఈ రాష్ట్రంలో ఉన్న పేద మధ్యతరగతి కుటుంబాల్లో ఉన్న రైతులందరికీ రుణమాఫీ వెంటనే చేయాలని గోగు వెంకట్ నారాయణ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆంక్షలు పెట్టాలని చూస్తే రైతుల రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడే నిలదీసే కార్యక్రమం చేయకూడదా...? అని ఆయన హెచ్చరించారు .పేద రైతులందరికీ ఏ దైతే రాష్ట్రంలో అధికారంలోకి రాకముందు ఎంతమందికైతే బ్యాంకుల ద్వారా లెక్కలు తీసుకొని రైతు రుణమాఫీ చేస్తామని చెప్పారు అంతమందికి రుణమాఫీ చేయాల్సిందేనని వారు అన్నారు. ఇప్పుడు కొత్తగా గవర్నమెంట్ టాక్సు కట్టే వాళ్ళు ఇన్కమ్ టాక్స్ కట్టేవాళ్లకు రుణమాఫీ వర్తించదని మెలిక పెట్టడం వారి ప్రభుత్వానికి మంచిది కాదని అన్నారు .ఏదైతే రాష్ట్రంలో ఉన్న రైతులకు రైతు భరోసా వెంటనే విడుదల చేసి రైతుల ఆదుకోవాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో అధికార పార్టీని స్థానిక సంస్థల ఎన్నికల్లో మరో గుణ పాట ఓటమి తప్పదు అని ఆయన హెచ్చరించారు.

## కనబడుటలేదు ఆచూకీ తెలపండి



బాలాపూర్ మేజర్ న్యూస్( జూన్ 14):మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జిల్లెల్లగూడ రాఘువేంద్ర కాలనీకి చెందిన మల్లెల శ్రీనివాస్ తండ్రి వెంకటయ్య వయస్సు (39) సంవత్సరాలు గల వ్యక్తి ఈ నెల నాలుగో తేదీన ఉదయం ఎవరికీ చెప్పకుండా ఇంట్లో నుండి అదృశ్యమై పోయాడని చుట్టుపక్కల ఇళ్లల్లో వెతికిన అతని ఆచూకీ లభించలేదని శ్రీనివాస్ భార్య మల్లెల వెంకట పద్మావతి ఫిర్యాదు మేరకు మీర్పేట్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. తప్పిపోయిన వ్యక్తి గురించి ఎవరికైనా సమాచారం తెలిస్తే మిర్పేట్ పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు.

# నేటి బాలలే రేపటి భవిష్యత్తుకు పునాదులు

★ జడ్పీటీసీ మర్రి నిత్య రెడ్డి



మంచాల, మేజర్ న్యూస్ (జూన్ 14) : నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్తుకు పునాదులని జడ్పిటిసి మర్రి నిత్య రెడ్డి అన్నారు. బడి బాట భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని అంగన్వాడీలో నిర్వహించిన సామూహిక అక్షరభ్యాసం కార్యక్రమంలో జడ్పిటిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో బాల్యదశ మరుపురానిదని అన్నారు. పిల్లలు చదువులో రాణించడంతో పాటు వారి వినూత్న ఆలోచనలకు, సృజనాత్మకతకు పదునుపెట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాసంవత్సరం ప్రారంభంలోనే విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలను అందజేయడం హర్షనీయమన్నారు. విద్యారంగం అభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కృషిలో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలన్నారు. పీఈటీ, స్కావెంజర్స్ లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు జడ్పిటిసి దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన జడ్పిటిసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తానని చెప్పారు. విద్యార్థులు స్వచ్ఛమైన నీరు తాగడానికి వాటర్ ఫిల్టర్, స్పోర్ట్స్ డ్రెస్‌లు అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ రాందాస్, ఎంపీవో తేజ్‌సింగ్, మాజీ సర్పంచ్ జగన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజ్‌కుమార్, ప్రధానోపాద్యాయులు ఝాన్సీ, నారాయణ రెడ్డి, సుగంధ, కోఆప్షన్ సభ్యులు అశ్వాల బాల్‌రాజ్, అంగన్వాడీ టీచర్స్, ఆశ వర్కర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్‌జివోస్ సెంట్రల్ యూనియన్ ఉపాధ్యక్షులుగా తెలగమల్ల పర్వతాలు ఎన్నిక



బాలాపూర్ మేజర్ న్యూస్( జూన్ 14): మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ తుక్కుగూడ మున్సిపాలిటీలో మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న తెలగమల్ల పర్వతాలు టిఎన్జీవోస్ నాన్ గెజిటెడ్ సెంట్రల్ యూనియన్ ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు. ఈ మేరకు టీఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం జగదీశ్వర్ ఉత్తర్వులు జారీ చేశారు. 2023 నుంచి 2026 వరకు మూడు సంవత్సరాలు పదవిలో కొనసాగుతారు. ఇటీవల నిర్వహించిన ఎన్నికల్లో ఉపాధ్యక్షుడిగా బరిలో ఉండి రెండోసారి విజయం సాధించడం విశేషం ఈ సందర్భంగా టి. పర్వతాలు మాట్లాడుతూ.... టీఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ముఖ్యంగా టీఎన్జీవోస్ నాన్ గెజిటెడ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. నాన్ గెజిటెడ్ ఉద్యోగుల కుటుంబాలకు యూనియన్ తరపున అండగా ఉంటానని ఆయన అన్నారు. నియామకానికి పూర్తి సహకారం అందించిన రాష్ట్ర అధ్యక్షులు జగదీశ్వర్ కు మద్దతు తెలియజేసి సెంట్రల్ యూనియన్ కమిటీ సభ్యులుగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# శ్రీశ్రీ నాభిశిల ప్రథమ వార్షికోత్సవం జయప్రదం చేయండి

**- ఉదయం 7 గం, విఘ్నేశ్వర పూజ - ఆడపడుచులతో ప్రతి ఇంటికి 11 గం. బోనాలు -బొడ్రాయి కమిటీ చైర్మన్ లిక్కి గోవర్ధన్ రెడ్డి**



యాచారం మేజర్ న్యూస్ (జూన్ 14): మండల పరిధిలో చింతపట్లలో బొడ్రాయి ప్రథమ వార్షికోత్సవం ఈనెల 16 న ఆదివారం నిర్వహిస్తున్నట్లు బొడ్రాయి కమిటీ చైర్మన్ లిక్కి గోవర్ధన్ రెడ్డి శు క్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... తెల్లవారుజామున విఘ్నేశ్వర పూజా కార్యక్రమం ఉదయం 7 గంటలకు ఉంటుందని తెలిపారు. స్వస్తి వచనము అక్కడ దీపారాధన, నాభి శిలకు పంచమృతాల స్నానాలు, అభిషేకాలు, ఆడపడుచులతో ఉదయం 11 గంటలకు బోనాలు బొడ్రాయి దగ్గరికి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ప్రతి ఇంటికి బంధువులు, స్నేహితులు, ఆడపడుచులను ఈ కార్యక్రమానికి పిలిపించుకొని విజయవంతం చేయాలని చైర్మన్ కోరారు.

# చీమలదరి గ్రామంలో పల్లె ప్రకృతి వనం తెచ్చిపెట్టిన తిప్పలు

● ఇంటి చుట్టు చెట్లు పెరిగాయని ఫిర్యాదు చేసిన వ్యక్తి ● చెట్లు కొట్టడానికి నిధులు లేవని పంచాయతీ సెక్రెటరీ బుకాయింపు ● రూ.5,500 ఇస్తే చెట్లు కొట్టేపిస్తామన్న పంచాయతీ సెక్రెటరీ ● రాత్రి కురిసిన భారీ వర్షానికి ఇంటి పైకప్పు పై పడ్డ నాలుగు చెట్లు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 14): పల్లె ప్రకృతి వనంలో పెరిగిన చెట్లు పడి ఇల్లు కూలిన ఘటన వికారాబాద్ జిల్లా, మోమిన్ పేట మండలంలోని చీమలదరి గ్రామంలో చోటుచేసుకుంది. గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి చీమలదరి పల్లె ప్రకృతి వనంలోని నాలుగు చెట్లు అమాంతం వేర్లతో ఊడి పక్కనే ఉన్న విజయ కుమార్ ఇంటి పైకప్పు పై పడటంతో ఆ ఇల్లు కూలి ఇంట్లోకి వర్షం నీరు చేరింది. చీమలదరి గ్రామ పల్లె ప్రకృతి వనంలో పెట్టిన మొక్కలు చెట్లుగా పెరిగాయి. పెరిగిన చెట్లను తొలగించాలని విజయ్ కుమార్ గ్రామ పంచాయతీ కార్యదర్శి యాదగిరి కి ఫిర్యాదు చేశాడు. చెట్లు కొట్టడానికి అనుమతులు, నిధులు లేవని పంచాయతీ సెక్రెటరీ బుకాయిస్తూ 5,500 రూపాయలు ఇస్తే చెట్లు కొట్టేపిస్తానని చెప్పినట్లు బాధితుడు వాపోయారు. పంచాయతీ సెక్రెటరీ నిర్లక్ష్యం వల్లే ఇల్లు కూలిపోయిందని బాధితుడు ఆరోపించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి స్పందించి విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన పంచాయతీ కార్యదర్శి యాదగిరి పై కఠిన చర్యలు తీసుకుని, ఇంటి పై కప్పు కూలినందున తనకు ప్రభుత్వం నుంచి నష్టపరిహారం వచ్చేల చర్యలు తీసుకోవాలని కోరారు.

# రక్త దానం చేయడమంటే ఇతరుల ప్రాణం కాపాడినట్టే...

### వికారాబాద్ జిల్లా డిఎం హెచ్ఓ డాక్టర్ పాల్వన్ కుమార్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 14) : ప్రపంచ రక్త దాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో రక్త దాన శిబిరంను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పాల్వన్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రతి సంవత్సరం జూన్ 14వ తేదీన ప్రపంచ రక్త దాతల దినోత్సవం జరుపుకుంటామని, రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయలేం, కాబట్టి 18 నుండి 55 సంవత్సరాలలోపు వయసు ఉన్న ఆరోగ్య వంతులు ఎవరైనా రక్తాన్ని దానం చేసి మరొకరి ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. రక్త దానం చేయడం వలన బలహీన పడి, నీరసించి పోతారనే అపోహ వుంది కాని రక్త దానం వలన ఎలాంటి బలహీనత, నీరసం సంభవించదని, ఎప్పటి లాగే ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. 18 నుండి 55 సంవత్సరాల మధ్య వయస్సు గల ఆరోగ్యవంతులు ప్రతి 3 నెలలకు ఒకసారి రక్త దానం చేయవచ్చని, ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్త దానం చేసి నట్లయితే అనేక ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. వికారాబాద్ జనరల్ ఆసుపత్రి బ్లడ్ బ్యాంకు సిబ్బంది 20 మంది రక్త దాతల నుండి రక్తం సేకరించారు. అనంతరం డిఎం హెచ్ఓ రక్త దాతలకు ప్రశంసపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ రవీంద్ర యాదవ్, డిప్యూటీ డిఎం హెచ్ఓ డాక్టర్ జీవరాజ్, మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, మైనారిటీ చైర్మన్ సర్ఫరాజ్ నవాజ్, ఎస్సి సెల్ ప్రెసిడెంట్ యాదగిరి, డిఎం హెచ్ఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన దరఖాస్తులు మళ్ళీ స్వీకరణ

● మున్సిపల్ కార్యాలయంలో కౌంటర్లు ఏర్పాటు
● కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి వెల్లడి



తాండూరు మేజర్ న్యూస్ (జూన్ 14)ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణకు మళ్ళీ శ్రీకారం చుట్టింది. ఈ మేరకు ప్రభుత్వం నుంచి వివిధ శాఖలకు ఆదేశాలు వెళ్లాయి. ఇందులో భాగంగానే తాండూరు మున్సిపల్ లో కూడా ప్రజాపాలన దరఖాస్తులు తీసుకోవడం కోసం శుక్రవారం నుండి శ్రీకారం చుట్టారు. ప్రజలు ఎదురుకుంటున్న సమస్యల తోపాటు వివిధ పథకాల కోసం ఈ దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తుల స్వీకరణ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహ రెడ్డి వెల్లడించారు. ఈ దరఖాస్తుల కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న శుక్రవారం నాడు ప్రారంభించారు. ఈ దరఖాస్తులను ప్రతిరోజు ఉదయం 10:30 నుంచి 5:00 వరకు తీసుకోనున్నట్లు కమిషనర్ తెలిపారు. ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణలో ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల పై దరఖాస్తులు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు రమేష్,కృష్ణయ్య,శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలం ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### డీఎస్పీ బాలకృష్ణరెడ్డి

తాండూరు రూరల్ మేజర్‌న్యూస్ (జూన్ 14)ః వర్షాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాండూరు డీఎస్పీ బాలకృష్ణరెడ్డి అన్నారు .శుక్రవారం మండల పరిధిలోని అల్లాపూర్, బెల్కటూర్, మల్కాపూర్,సంగెంకలాన్ గ్రామ శివారులోని వాగులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లా డుతూ .... భారీ వర్షాలు కురుస్తున్న సమయంలో వాగు లు, వాడుకలు ఉధృతంగా ప్రవహిస్తున్నప్పుడు ప్రజలు వాగులు దాటోద్దని పిలుపునిచ్చారు. వర్షాలు కురిసినప్పు డు పొలాల్లో చెట్ల కింద ఉండకుడదని సూచించారు. గ్రామాల్లో ప్రజలు శిథిలావస్థకు చేరిన ఇళ్లల్లో కాకుండా పాఠశాల్లో తలదాచుకోవాలన్నారు. అదేవిధంగా వాగుల్లో పేరుకపోయిన పిచ్చిమొక్కలను జేసీబీలతో తొలగించాలని ఆయా గ్రామ సిబ్బందికి సూచించారు. డీఎస్పీ వెంట కర్కట్ ఎస్ఐ విఠల్ రెడ్డి, బెల్కటూర్ మాజీ సర్పంచు వడ్డె మధులు ఉన్నారు.

**కోత్లాపూర్ చెకోపోస్ట్ పరిశీలన..**

కర్ణాటక-తెలంగాణ సరిహద్దులోని కొత్లాపూర్ గ్రామ శివారులో ఇటివల ఏర్పాటు చేసిన చెకో పోస్టు డీఎస్పీ బాలకృష్ణరెడ్డి సందర్శించారు. బక్రీద్ పండుగ సందర్భం గా కర్ణాటక రాష్ట్రం నుంచి గోవులను తరలించకుండా చెక్పోస్ట్ పోలీస్ సిబ్బంది విధినిర్వాహణలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.



# నేడు డిఈఓ ఆఫీసులో ఎల్ఎఫ్ఎల్, హెచ్ఎం ప్రమోషన్స్ కోసం అర్హత కలిగిన ఉపాధ్యాయుల ధృవపత్రాల పరిశీలన

### డీఈఓ ఎం.రేణుకా దేవి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 14): వికారాబాద్ జిల్లాలో డి ఈ డి, టిటిసి అర్హత కలిగిన ఎస్ జి టి ఉపాధ్యాయులకు నేడు ఉదయం 11 గంటలకు జిల్లావిద్యాశాఖాకారి కార్యాలయంలో ఎల్ఎఫ్ ఎల్, హెచ్ఎం ప్రమోషన్స్ కొరకు ధృవపత్రాలపరిశీలన జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.రేణుకాదేవి శుక్రవారం ఒక ప్రకటన తెలిపారు. కావున డిఎస్సీ 2003 వరకు నియామకం అయినటువంటి డి ఈ డి, టిటిసి అర్హత గల ఎస్ జి టి ఉపాధ్యాయులు ఒరిజనల్ సర్వీస్ రిజిస్టర్, ఒరిజినల్ సర్టిఫికెట్స్, ర్యాంకుకార్డు మరియు అపాయింట్మెంట్ ఆర్డర్ ఒక సెట్ జిరాక్స్ కాపీ తీసుకొని హాజరు కాగలరని తెలిపారు. అలాగేసంబంధిత ఫార్మాట్ కూడా తీస్కొని రావాలని ఆమె ప్రకటనలో పేర్కొన్నారు.

# బాధ్యతగా సర్వే పూర్తి చేయాలి

### ఎంపిడిఓ మహేష్ బాబు



దోమ మేజర్‌న్యూస్ (జూన్ 14)ః దోమ మండల కేంద్రం లో ఇంటింటికి తిరిగి భగీరథ కనెక్షన్లు పూర్తి చేయాలనీ పంచాయతీ కార్యదర్శులకు ఎంపిడిఓ మహేష్ బాబు సూచించారు. శుక్రవారం దోమ మండల కేంద్రంలోని మిషన్ భగీరథ కుళాయి కనెక్షన్లు ఇంటింటికి తిరిగి పంచాయతీ కార్యదర్శి చంద్ర శేఖర్, విఓఏలతో కలిసి సర్వే చేశారు. ఈ సందర్భంగా దోమ మండల కేంద్రంలో 12,169 కలవనీ,ఇప్పటివరకు 4,164 సర్వే పూర్తి చేయడం జరిగిందన్నారు. ప్రతి గ్రామంలో పంచాయతీ కార్యదర్శులు, వివోఏలు సర్వే చేయడం జరుగుతుందన్నారు. మిగిలిన భగీరథ కుళాయి కనెక్షన్లు రెండు, మూడు రోజుల్లో ఎలాంటి తప్పులు లేకుండా సర్వే మొత్తం పూర్తి చేయవలసిందిగా పంచాయతీ కార్యదర్శులను ఎంపిడిఓ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివోఏలు భాగ్యలక్ష్మి, మాదవి తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో చెక్‌డ్యాం



కూలిపోయిన చెక్‌డ్యాం.

తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (జూన్ 21)ః మండల పరిధిలోని గోనూర్ శివారులో ఉన్న జుంటివాగు వద్ద చెక్ డ్యాం నుంచి సాగునీరు వృథాగా పోతుంది. భారీ వర్షాలకు చెక్ డ్యాంలో వర్షపు నీరు నిలువవలసి ఉండగా.. అట్టి చెక్ డ్యాం తుమూకు షటర్ లేకపోవడంతో నీరంత కిందికి వృథాగా పోతుంది. మరోపక్క చెక్ డ్యాంకు గోడ శిథిలావస్థలో చేరి కూలిపోయింది. దీంతో ఆ ప్రాంతాంలో నీరు నిలిచే అవకాశం లేదని రైతులు పేర్కొం టున్నారు. సంబంధిత ఇరిగేషన్ అధికారులు పట్టించుకోక పోవడం లేదు.మరోపక్క ఇట్టి నీరును ఖరీఫ్ సీజన్లో రైతులు వాడుకునేందుకు వీలులేకుండాపోతుంది. ఇప్పటికైన అధికారులు స్పందించి చెక్ డ్యాంకు మరమ్మత్తులు చేయాలని గోనూర్ రైతులు కోరుతున్నారు.

## బీజేఎంపీ 18 వ వార్డులో మంచినీటి సమస్యలు పరిష్కరించాలి

### కార్పొరేటర్ శ్రీలత సురేష్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 14) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 18 వ వార్డులో మంచినీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, సమస్యను పరిష్కరించాలని కార్పొరేటర్ శ్రీలత సురేష్‌గౌడ్ అన్నారు. ఈ మేరకు కార్పొరేటర్ శ్రీలత సురేష్‌గౌడ్ జలమండలి మేనేజర్ సత్యనారాయణను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. మంచినీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. స్థానికంగా నీరు సకాలంలో రాక పలు కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ఈ మేరకు మేనేజర్‌ను కలిసి వినతిపత్రాన్ని అందించామన్నారు. మేనేజర్ సైతం సానుకూలంగా స్పందించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సరస్వతీ కాలనీ అధ్యక్షులు మల్లేష్, మాచన్‌పల్లి ఎన్‌క్లేవ్ అధ్యక్షులు నరేందర్‌గౌడ్, శంకర్ నాయక్, శివకుమార్, ప్రవీణ్, విట్టల్‌రెడ్డి, ఎస్.సత్యం తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగానికి ప్రభుత్వం పెద్దపీట

### నార్సింగి మున్సిపల్ వైస్ చైర్మెన్ విజయబాబు



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 14) : ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీఠ వేస్తుందని నార్సింగి మున్సిపాలిటీ వైస్‌చైర్మెన్ విజయబాబు అన్నారు. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని కో కాపేట్‌లో ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో నిర్వహించిన బడిబాట కార్యక్రమానికి వైస్ చైర్మెన్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యా వ్యవస్థను పటిష్టం చేసేందుకు ప్రభుత్వం చొరవతో పని చేస్తుందన్నారు. మున్సిపాలిటీ పరిధిలో బడిఈడు పిల్లలను స్కూళ్లల్లో చేర్పించాలన్నారు. పిల్లలను పాఠశాలల్లో చేర్పించేందుకు బడిబాట కార్యక్రమాన్ని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జీ.శివారెడ్డి, ఏఏపీసీ చైర్మెన్లు లక్ష్మమ్మ, బీజేపీ నాయకులు నాగేష్ యాదవ్, హెడ్‌మాస్టర్ వీ.రాములు, సర్‌బీ మాధవరెడ్డి, రెండు పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ పనులను పరిష్కరించండి

### ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి వినతి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 14):బక్రీద్ పండుగ సమీపిస్తున్న సందర్భంగా జల్ పల్లి మున్సిపాలిటీ 22వ వార్డులోని పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను పరిష్కరించే విధంగా కృషి చేయాలని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని కోరారు జల్ పల్లి మున్సిపాలిటీ 22వ వార్డు బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి సయ్యద్ హుస్సేన్.శుక్రవారం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి జల్ పల్లి మున్సిపాలిటీ 22వ వార్డు వాదియే ముస్తఫాలో గల సమస్యల గురించి వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సానుకూలంగా స్పందిస్తూ జల్ పల్లి మున్సిపాలిటీ వాదియే ముస్తఫాలో గల సమస్యలు పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ వాణి రెడ్డికి ఆదేశించారు.

## వైద్య విద్యా పరీక్షను రద్దు చేసి మరల నిర్వహించాలి

### ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు రమేష్ నాయక్



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జూన్ 14) : ఇటీవల విడుదల అయిన వైద్య విద్యా (నీట్) ఫలితాలలో అవకతవకలు జరిగిన కారణంగా అనేక మంది విద్యార్థులు ఆందోళనతో ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలు ప్రతి ఒక్కరికి తెలిసిన విషయం. నీట్ పరీక్షల్లో జరిగిన అవకతవకల దృశ్య పరీక్షను వెంటనే రద్దు చేసి మరల నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఎన్ఎస్‌యూఐ తలకొండపల్లి మండల అధ్యక్షుడు రమేష్ నాయక్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని చౌరస్తా వద్ద ధర్న నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్‌నాయక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వనికి పార్టీల పొత్తులపై ఉన్న శ్రద్ధ, విద్యార్థుల భవిష్యత్తుపై లేదని, జరిగిన ఆత్మహత్యలకు ముమ్మాటికీ కేంద్ర ప్రభుత్వం అదేవిధంగా నేషనల్ టెస్టింగ్ కారణం అని, విద్యార్థులకు సరియైన న్యాయం చేయకపోతే ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని రమేష్‌నాయక్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్, అసెంబ్లీ సోషల్ మీడియా ఇన్ఛార్జ్ అజీమ్, మైనార్టీ మండల్ అధ్యక్షుడు అరిఫ్, యువ నాయకుడు వెంకటేష్ , బాలకృష్ణ , విష్ణు, శ్రీను, మోత్య, కుమార్, గణేష్ , తదితరులు పాల్గొన్నారు.

## నేటి బాలల చదువు ! రేపటి భవితకు వెలుగు

### - సర్కార్ బడిలో చదువులు మీ పిల్లల జీవితంలో వెలుగులు
### - కేశంపేట జడ్పీటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి



కేశంపేట్, మేజర్ న్యూస్ (జూన్ 14): మండలంలోని పాపిరెడ్డి గూడ గ్రామం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా ఏంఈఓ మనోహర్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'సామూహిక అక్షరాభ్యాసం' కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి మాట్లాడుతూ... నేటి విద్యార్థుల చదువు రేపటి భవితకు వెలుగు అని అన్నారు. సర్కార్ బడిలో చదువులు మీ పిల్లల జీవితంలో వెలుగులు , విద్య ఎంతో విలువైనది అందరికీ అవసరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో, ఎంపీఓ, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మరియు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్స్, సిబ్బంది, చిన్నారులు, విద్యార్థులు, గ్రామ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్షను రద్దు చేసి మరల నిర్వహించాలి

### ★ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి వినోద్ చారీ



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 14): ఇటీవల విడుదలైన నీట్ ఫలితాలలో అవకతవకలు జరిగిన కారణంగా రద్దు చేసి మరలా పరీక్ష నిర్వహించాలని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి తల్లోజు వినోద్ చారీ డిమాండ్ చేశారు. శుక్రవారం కందుకూరు మండల కేంద్రం శ్రీశైలం జాతీయ రహదారిపై ఎన్ఎస్‌యుఐ నాయకులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వినోద్ మాట్లాడుతూ... నీట్ పలితాలు విడుదలతో అవకతవకలు జరిగిన సందర్భంగా అనేక మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, అట్టి పరీక్షను రద్దు చేసి మరల నిర్వహించాలన్నారు. కేంద్ర ప్రభుత్వానికి పార్టీల పొత్తులపై ఉన్న శ్రద్ధ విద్యార్థుల భవిష్యత్‌పై లేదని విమర్శించారు. జరిగిన ఆత్మహత్యలు ముమ్మాటికి కేంద్ర ప్రభుత్వం ఎన్టీఏ ( నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) తప్పిదంతోనే జరిగిందని ఆరోపించారు. విద్యార్థులకు న్యాయం చేయకపోతే ఎన్ఎస్‌యుఐ తరుపున పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆసంఘం మండల అధ్యక్షుడు ప్రభాకర్, ప్రధానకార్యదర్శి రాజ్‌కుమార్, నయీం ప్రవీణ్ ముదిరాజ్, నాగరాజు, రవి, నవీన్, జాంగీర్, వాసు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు న్యాయ సలహా కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### – జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి




ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూన్ 14): తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, రంగారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, రంగారెడ్డి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ శశిధర్‌రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం ఆమనగల్లు పట్టణంలోని రైతువేదికలో వ్యవసాయ న్యాయ విజ్ఞాన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుప్రీంకోర్టు, హైకోర్టు వారి ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన రైతు న్యాయ సలహా కేంద్రాల ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. వ్యవసాయశాఖ, న్యాయశాఖ, రెవెన్యూ శాఖల సంయుక్తంగా పనిచేసి రైతులకు న్యాయం జరిగేలా చూడడమే న్యాయ సలహా కేంద్రాల ముఖ్య ఉద్దేశమని ఆమె పేర్కొన్నారు. ఈ కేంద్రాల ద్వారా రైతుల భూవివాదాలు, ఇతర న్యాయపరమైన సమస్యల పరిష్కారం కోసం ప్యారా లీగల్ వాలంటీర్లను నియమించినట్టు జడ్జి శ్రీదేవి తెలిపారు. రైతులు ఎరువులు, పురుగుల మందులు, విత్తనాల కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా రసీదులు తీసుకోవాలని ఆమె సూచించారు. ఎవరికైనా నకిలీ మందులు విక్రయించినా, ఇతర ఏ విధంగా మోసం చేసినా న్యాయ సలహా కేంద్రంలో ఫిర్యాదు చేయొచ్చని న్యాయమూర్తి తెలిపారు. అదే విధంగా రైతులు వ్యవసాయశాఖ అధికారుల సలహాలు, సూచనలు ఎప్పటికప్పుడు తీసుకోవాలని కోరారు. రైతులకు ఎటువంటి న్యాయ పరమైన సమస్యలు తలెత్తినచో వాటిని ఈ వేదిక ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. వ్యవసాయ న్యాయ సేవ సలహా కేంద్రాన్ని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని సివిల్ జడ్జి శ్రీదేవి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లావ్యవసాయాధికారిణి గీతారెడ్డి, మహేశ్వరం, ఆమనగల్ ఏడిఏ సుజాత, ఆమనగల్లు ఇంచార్జ్ ఎంపిడిఓ శ్రీకాంత్, ఎంపిపి అనిత విజయ్, వైస్ ఎంపిపి జక్కు అనంతరెడ్డి, ఎంపీఓ శ్రీలత, మున్సిపల్ కమిషనర్ వసంత, పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్త, డిప్యూటీ తాసిల్దార్ వినోద్ కుమార్, మండల వ్యవసాయాధికారిణి అరుణకుమారి, ఏఇఓలు రాణి, శివతేజ, సాయిరాం, మీనాక్షి, ఆమనగల్ ఎస్.ఐ బలరాం నాయక్, న్యాయసలహాకేంద్రం ప్రతినిధి బాల్‌రెడ్డి, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.



## వైష్ణవి స్కూల్ నూతన బ్రాంచ్ ప్రారంభం



మణికొండ, మేజర్ న్యూస్ (జూన్ 14): మణికొండ మున్సిపల్‌లోని పోచమ్మ కాలనీలో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ వైష్ణవి స్కూల్ 12వ బ్రాంచ్ ముఖ్యఅతిథిగా మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థిని క్రమశిక్షణతో ముందుకు తీసుకెళ్లి విద్యాబోధన చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ వైస్ చైర్మన్ సునీల్‌కుమార్, కౌన్సిలర్ శ్వేతా రవికాంత్‌రెడ్డి, కౌన్సిలర్ శైలజ, పి. నాగేశ్వరరావు, పి.లత, పి.జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# 'నీట్' అవకతవకలపై విచారణ జరిపించాలి

**ఆర్ఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడు భీమరాజు**



కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 14): నీట్ పరీక్షా ఫలితాల్లో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలని రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు భీమరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన యూనియన్ నాయకులతో కలిసి కొడంగల్‌లో విలేకరులతో మాట్లాడారు. 2024 విద్యా సంవత్సరంలో మెడికల్ విద్యను అభ్యసించేందుకు జాతీయ స్థాయిలో నిర్వహించిన నీట్ పరీక్ష ఫలితాలు జూన్ 4న వెలువడగా అందులో 67 మంది విద్యార్థులకు 720 మార్కులకు 720 రాగా జాతీయ స్థాయిలో మొదటి ర్యాంకు సాధించడం జరిగిందన్నారు. అందులో ఏడుగురు విద్యార్థులు ఒకే పరీక్షా కేంద్రంలో ఉండటం, జూన్ 14న విడుదల కావాల్సిన ఫలితాలు ఈ నెల 4న దేశవ్యాప్తంగా ఎన్నికల ఫలితాల్లో భాగంగా హడవుడిలో ఉంటే అదే రోజు విడుదల చేయడం అనుమానాలకు తావిస్తుందని ఆరోపించారు. పరీక్షలు నిర్వహించిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీపై సమగ్ర విచారణను సిట్టింగ్ జడ్జీతో జరిపించి 24 లక్షల మంది మెడికల్ విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని డిమాండ్ చేశారు. మెడికల్ విద్యతో వ్యాపారాన్ని ఆపి జాతీయ స్థాయిలో నీట్ పరీక్షలు రద్దు చేయాలన్నారు. సమావేశంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేశ్‌గౌడ్, చంద్రకిరణ్, భాస్కర్, శివకుమార్, పి.రమేశ్, కృష్ణయాదవ్, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

# భార్య కాపురానికి రాలేదని వ్యక్తి ఆత్మహత్య

● చన్‌గోముల్ ఎస్ మధుసూదన్ రెడ్డి



పూడూరు మేజర్ న్యూస్ (జూన్ 14): భార్య పుట్టింటికి వెళ్లి తిరిగే కాపురానికి రాకపోవడంతో మనస్థాపం చెంది ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన వికారాబాద్ జిల్లా పరిధిలోని పూడూరు మండల కేంద్రంలోని మిర్జాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది స్థానికులు మరియు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మిర్జాపూర్ గ్రామానికి చెందిన వడ్డే మహేందర్ (24)వ్యవసాయ కూలీల పని చేసుకుంటూ జీవనం సాగించే వాడు తాగుడుకు బానిసై భార్యని వేధిస్తూ కొడుతున్నాడని భార్య పుట్టింటికి వెళ్ళిపోయింది భార్య భార్యాభర్తల మధ్య గత కొంతకాలంగా గొడవలు జరిగినట్లు తెలిపారు. భార్య పుట్టింటి నుండి మహిళా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఇరువర్గాల పెద్దల మధ్య రాజకుదురుచ్చారు. అత్తింటి వారు చేయి చేసుకోవడంతో దుర్భాషలాడి బెదిరించడంతో మనస్థాపం చెంది ఇంటికి వచ్చి మహేందర్ ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతుడి తండ్రి చంద్రయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# గంగా అరుణ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

● టీఎస్ ఆర్‌జెసి విద్యార్థులు ప్రతిభలో మెరవాలి
● మండల పరిధిలోని ప్రతి పాఠశాల విద్యార్థులకు చేయూతనందిస్తా.. ● ఎంపీపీ బాలేశ్వర గుప్తా





యాలాల మేజర్ న్యూస్ (జూన్ 14): అరుణ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని ఎంపీపీ బాలేశ్వర గుప్తా అన్నారు. శుక్రవారం యాలాల మండల పరిధి కోకట్ ప్రాంతంలోని టి ఎస్ ఆర్ జె సి పాఠశాల,జూనియర్ కళాశాలలో గంగ అరుణ ఫౌండేషన్ సభ్యులతో కలిసి వంటశాలను,వంట సామాగ్రిని ప్రారం భించి పాఠశాలకు అందించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ... టీఎస్ఆర్‌జెసి పాఠశాల, కళాశాలను గంగా అరుణ ఫౌండేషన్ అభివృద్ధి చేసేదిశగా వారి కావలసిన వస్తువులను, వసతులను అందించడం హర్షించదగ్గ విషయం అన్నారు. భవిష్యత్తులో ఈ ఫౌండేషన్ మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నామన్నారు. మండల పరిధిలో ఉన్న ప్రతి పాఠశాల అభివృద్ధికి తాను ముందుంటానన్నారు. విద్యార్థులకు కావలసిన కనీస వసతులను సమకూర్చడంలో తాను ఎల్లప్పుడూ భాగస్వామ్యం అవుతానన్నారు.

# దరఖాస్తులు ఆహ్వానం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 14): యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే సివిల్ సర్వీసెస్ పరీక్షలు – 2025 కొరకు, తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ రాష్ట్ర ఎస్టీ, ఎస్సీ, బిసి అభ్యర్థులకు హైద్రాబాద్ లోని రాజేంద్ర నగర్ లోని గిరిజన ఐ.ఏ.ఎస్ స్టడీ సర్కిల్ ద్వారా రెసిడెన్షియల్ పద్ధతిలో ఇంటిగ్రేడెడ్ గైడెన్స్ శిక్షణ ఇచ్చేందుకు అర్హులైన ఎస్టీ, ఎస్సీ, బిసి అభ్యర్థుల నుండి ఆన్లైన్ దరఖా స్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా గిరిజన వెల్ఫేర్ ఆఫీసర్ జి.వినోద్ కుమార్, తెలిపినారు. అభ్యర్థులను ఆబ్జెక్టివ్ టైపు, వ్రాత పరీక్ష (డిస్క్రిప్టివ్), ఆప్టిట్యూడ్ ద్వారా ఎంపిక చేస్తారని, దరఖాస్తు చేసుకునే అభ్య ర్థులు కుటుంబ వార్షిక ఆదాయం రూ.3.00 లక్షలు మించరాదన్నారు. అభ్యర్థులు https://studycircle.cgg.gov.in/ వెబ్సైట్‌లో ఈ నెల 30లోగా ఆన్ లైన్ ద్వారా మాత్రమే రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు ఫోన్ : 6281766534 నెంబర్‌కు అన్ని పని దినాలలో ఉ.10: 30 గంటల నుండి సాయంత్రం 5 గంటలలోపు సంప్రదించవచ్చని జి. వినోద్ కుమార్ సూచించారు.

# కొత్తపల్లిలో చిరుత సంచారం కలకలం

● చిరుత ఆనవాలు లేవని తెలిపిన అటవీశాఖ అధికారులు
● సోషల్ మీడియాలో పుకార్లను నమ్మవద్దనా అధికారులు



చిరుత దాడి చేసిందంటున్న శేఖర్ దగ్గర వివరాలు తీసుకుంటున్న అటవీ శాఖ అధికారులు



సంఘటన స్థలంలో ఆడవాళ్ల పరిశీలిస్తున్న అటవీశాఖ అధికారులు



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అటవీశాఖ అధికారులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 14): చౌడపూర్ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో చిరుత సంచారం కలకలం రేపింది. వివరాలకు వెళ్తే కొత్తపల్లి గ్రామానికి చెందిన పెంటల శేఖర్ అనే యువకుడు గురువారం రాత్రి 10 గంటల ప్రాంతంలో గ్రామ శివారులోకి బహిర్భూమికి వెళ్ళాడు. అక్కడే ఉన్న చిరుత దాడి చేసి తన చేతినీ గాయపరిచినట్లు బాధితుడు గ్రామంలో తెలపగా గ్రామస్తులు నవపేట్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. కాగా సోషల్ మీడియాలో చిరుత సంచారం అంటూ వైరల్ కావడంతో సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు బాధితునీ సంప్రదించి సంఘటన స్థలానికి చెరుకుని పరిశీలించారు. చిరుతకు సంబంధించి ఎలాంటి ఆడవాళ్లు లేవని గ్రామస్తులు ఎవరు కూడా భయాందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. దాడి చేసింది అటవీ జంతువు అయి ఉండొచ్చని లేదా గ్రామంలో కోతులు ఎక్కువగా ఉన్నాయని కోతి దాడిచేసి ఉండొచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా ఆటవిశాఖ డివిజనల్ రేంజ్ ఆఫీసర్ సుమలత, సెక్షన్ ఆఫీసర్ జాకిరుద్దిన్, అటవిశాఖ బీట్ అధికారులు ఆంజనేయులు, ఉదయేశ్వర్లు ఉన్నారు.

# పిరంపల్లిలో సామూహిక అక్షరాభ్యాసం



అక్షరాభ్యాసం నిర్వహిస్తున్న దృశ్యం

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 14):

కుల్కచర్ల మండల పరిధిలోని పిరంపల్లి ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత అక్షరాల దిద్దించారు. పాఠశాల ఉపాధ్యాయురాలు మానస తన సొంత డబ్బులతో విద్యార్థులకు పలకలు, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యను అందించేందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తెలియజేశారు. ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగయ్య ముదిరాజ్, గ్రామస్తులు నక్క నరసింహులు, చింతకాయల వెంకటయ్య, పడమటి పెంటయ్య, వడ్ల నరసింహులు, నంచర్ల మొగులయ్య, బిచ్చపు సత్తయ్య, కమ్మరి రమేష్, చింతకాయల నరసింహులు, ఎర్రం శ్రీనివాస్, జీడి ఆంజనేయులు, జంబు వెంకట్రాములు, బొల్ల శ్రీశైలం, బైరం హనుమంతు, చింతకాయల బాలు, తదితరులు ఉన్నారు.

# ప్రజా పాలన సేవా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

● ఎంపిఓ నాగరాజు

వికారాబాద్, మేజర్‌న్యూస్ (జూన్ 14): గృహ జ్యోతి పథకమునకు సంబంధించి విద్యుత్ జీరో బిల్స్ రాని వికారాబాద్ మండల ప్రజలు మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిఓ నాగరాజు పేర్కొన్నారు. శుక్రవారం ప్రజా పాలన సేవ కేంద్రాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ... ప్రతి రోజు అధికారులు ప్రజా పాలన కేంద్రంలో అందుబాటులో ఉంటారని తెలిపారు. గృహజ్యోతి పథకంలో భాగంగా జీరో బిల్స్ రాని ప్రజలు అధికారులను సంప్రదించాలని పేర్కొన్నారు. ప్రజా పాలన కేంద్రానికి వచ్చే ప్రజలు ఆధార్ కార్డు జిరాక్స్, రేషన్ కార్డ్ జిరాక్స్, కరెంట్ బిల్ జిరాక్స్‌తో పాటు మొబైల్ ఫోన్‌తో రావాలని కోరారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జూన్ 14): మండలంలోని బాలం పేట్ 33/11కేవి బలంపేట్ ఫిడర్ కింద ఉన్నా గ్రామాలకు మరమ్మత్తుల కారణంగా శనివారం ఉదయం 9గంటల నుండి 12వరకు సరపరలో అంతరాయం ఉంటుంది అని ఏఈ మహిపాల్ తెలిపారు.

# గుట్టలను మింగేస్తున్న

## ఓ సిద్దులూరు గ్రామ నాయకుడు!



- అక్రమంగా మట్టిని తరలించడంలో అతను దిట్ట..
- తరుచూ ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తరలింపు
- లక్షల్లో సొమ్ము చేసుకుంటున్న వైనం.. ప్రభుత్వ ఆదాయానికి గండి...
- అధికారులు అతనిపై ప్రత్యేక నిఘా పెట్టాలంటున్న స్థానికులు

వికారాబాద్, మేజర్ న్యూస్ (జూన్ 14)ః సిద్దులూర్ గ్రామానికి చెందిన ఓ నాయకుడు (కాంట్రాక్టరు) చుట్టు ఉన్న గుట్టలను మింగేస్తున్నాడు. సహజంగా అందరు పగలు వ్యాపారలు చేస్తే... అతను మాత్రం రాత్రి వేళ తమ వ్యాపారం ప్రారంభిస్తాడు.. అదే అక్రమ మట్టి తరలింపు. ఈ అక్రమ వ్యాపారం అతనికి అలవాటుగా మారింది.

స్థానికంగా ఉన్న గుట్టలను మింగేసి లక్షలు పోగు చేసుకుంటున్నా డు. ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తరలించడంతో ప్రభుత్వ ఆదాయానికి గండీ పడుతుంది. గతంలో సిద్దులూరు, కొటాల గూడ గ్రామాల చుట్టు ఉన్న గుట్టల నుండి తరుచు మట్టి తరలించి అమ్ముకోవడంతో ఇప్పుడు ఆ గుట్టలను మాయం చేశాడు. ఆకరికి పీరంపల్లి గ్రామ సమీపంలో ఒక ప్రాజెక్టు నిర్మాణానికి తీసిన రాళ్లు, మొరం కుప్పను కూడా వదలలేదు. కాగ ఇప్పుడు అతని కన్ను పరమ్వేరుని గుట్టపై పడింది. ప్రతి రోజు రాత్రీల సమయంలో పరమేశ్వరుని గుట్ట నుండి అక్రమంగా మట్టిని తరలించడంతో రోజు రోజుకు ఆ గుట్టకూడా తరిగిపోయే పరిస్థితి ఏర్పడుతుందని స్థానికులు వాపోతున్నారు. అయితే అతను కాంట్రాక్టర్‌తో పాటు అతనికి స్వంత వాహనాలు జేసీబీలు, టిప్పర్‌లు ఉండడం తో ఆ ప్రాంతానికి అతనే మట్టి మాఫియాలాగ వ్యవహారం కొనసాగిస్తున్నాడు. చుట్టు పక్కల ఉన్న వెంచర్లకు, ఫాండ్ ల్యాండ్‌లు, రియాల్టార్‌ల తో కుమ్మక్కై వారికి అక్రమంగా మట్టిని తరలించి లక్షల రూపాయాలు సొమ్ము చేసుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**అక్రమ వ్యాపారాల కోసమే పార్టీ మార్పు..?**

గతంలో బీఆర్ఎస్ పార్టీలో ఉన్న ఆ నాయకుడు ఈ మద్యనే కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయితే కేవలం అతని వ్యాపార లావాదేవీల కోసమే పార్టీ మారినట్లు సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రతి సారి అతను ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి వెళ్లి పార్టీని అడ్డం పెట్టుకొని తమ అక్రమ వ్యాపారాలు కొనసాగిస్తారని అతనిపై ఎన్నో ఆరోపణలు ఉన్నాయి. అదే ఉద్దేశ్యంతో ఈ సారి కూడా అతను బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరి అక్రమాలకు పాల్పడే ఆస్కారం ఉందని పలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అయితే స్వలాభం కోసం గుట్టలను మింగేస్తున్న ఆ నాయకుడిపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి సహజంగా ఏర్పడిన గుట్టలను కాపాడాలని స్థానికలు కోరుతున్నారు.

# కస్టమ్ మిల్లింగ్ రైస్‌ను ప్రభుత్వానికి సకాలంలో డెలివరీ చేయాలి

## మిల్లర్లను ఆదేశించిన అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 14):జిల్లాలో కస్టమ్ మిల్లింగ్ రైస్ సకాలంలో ప్రభుత్వానికి డెలివరీ చేయాలనీ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ మిల్లర్ల ను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశం మందిరంలో రైస్ మిల్లరలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లా లో కస్టమ్ మిల్లింగ్ రైస్ ను ప్రభుత్వానికి డెలివరి చేయాలనీ, లేని పక్షంలో కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతిరోజూ జిల్లా సివిల్ సప్లయ్ అధికారి, ,డిటిసిఎస్‌లు ప్రతి రోజు వారి పరిదిలో ఉన్న రైస్ మిల్లులను పర్యవేక్షింఛి అందరు మిల్లర్లు సకాలంలో సిఎంఆర్‌ను డెలివరి చేసే విదంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి మిల్లరు తను పెట్టవలసిన కస్టమ్ మిల్లింగ్ రైస్ ను తమ తమ మిల్లింగ్ కెపాసిటి ప్రకారం వెంటనే ఎఫ్‌సిఐ / సివిల్ సప్లయ్ కార్పోరేషన్‌కు డెలివరి చేయాలనీ మిల్లర్లను ఆదేశించారు. ప్రతి మిల్లరు గడువు తేదిలోగ తమ సిఎంఆర్ ను పూర్తి చేయవలసిందిగా ఆదేశించారు. మిల్లరు డిఫాటార్ రైస్ మిల్లర్లు అందరు కూడా సిఎంఆర్‌ను గడువు తేదిలోగా పూర్తి చేయాలనీ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సివిల్ సప్లయ్ రాజేశ్వర్, డిఎంసి ఎస్ సుగునా బాయి, రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలేశ్వర్ గుప్త, శ్రీధర్ రెడ్డి, సెక్రటరి, డిటిసిఎస్‌లు, మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.



# అసైన్డ్ భూములు అన్యాక్రాంతం

- ప్రభుత్వ సూచిక బోర్డును కూడా లెక్కచేయని అక్రమార్కులు
- ప్రభుత్వాధికారులు స్పందించి అక్రమార్కుల చేర నుండి భూమిని కాపాడాలంటున్న స్థానికులు

పూడూరు మేజర్ న్యూస్ (జూన్ 14)ః ప్రభుత్వ భూములు ఎకరాల కొద్దీ కబ్జాలకు గురవుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారని పలువురు రైతులు వాపోతున్నారు. ప్రభుత్వ స్థలం అని సూచిక బోర్డులు రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసినప్పటకి అవేవి పట్టించుకోకుండా అక్రమార్కులు ధర్జాగా ప్రభుత్వ భూమను కబ్జాలకు పాల్పడుతున్నారు. పూడూరు మండల కేంద్రంలోని సర్వే నంబర్ 323లో ఉన్న మూడు ఎకరాల ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు కబ్జాకు పాల్పడ్డారు. పూడూరు-గోంగూపల్లి గ్రామాలకు వెళ్లే ప్రధాన రోడ్డు, పూడూరు గ్రామస్తులు పండించిన ధాన్యాన్ని కల్లాలో ఆరబోసుకోవడానికి ఉపయోగించే స్థలంపై అక్రమార్కుల కన్ను పడడంతో ఆ భూమిని కాజేసేందుకు యత్నించారు. కోట్ల విలువైన భూమిని అధికారులు కాపాడాలని కబ్జాకు పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ స్థలాలల్లో అవసరమైన ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించేందుకు ఉపయోగించాలని ప్రజలుకోరుతున్నారు. ఇది ఇలా ఉంటే ఆ భూమిలో నోటీస్ బోర్డు ఉన్నప్పటికి ఆవేవి పట్టించుకోకుండా అక్రమార్కులు కబ్జాకు పాల్పడడం గమనార్హం. జిల్లా ఉన్నతాధికారులు రెవెన్యూ అధికారుల స్పందించి ప్రభుత్వ భూమిని అక్రమార్కుల చేర నుండి విడిపించాలని కోరారు.

**ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే కఠిన చర్యలుః ఎంఆర్ఓ రమాదేవి**

పూడూరు మండల కేంద్రంలోని సర్వే నంబర్ 323లో ఉన్న మూడు ఎకరాల భూమిని కొందరు అక్రమార్కులు కబ్జాకు యత్నించిన విషయం తమ దృష్టికి వచ్చింది. తమ సిబ్బంది ఆర్ఐకి ఆదేశించడంతో అతను అక్కడి కి వెళ్లి పనులను నిలిపివేశారు. ఇలా ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.



కబ్జాకు గురైన స్థలం

# డబ్బుల కోసం స్నేహితులతో కలిసి మేనమామను హత్య చేసిన మేనల్లుడు



-మృతుడు రూలఖాన్

చేవెళ్ల,మేజర్ న్యూస్(జూన్ 14)ఃడబ్బుల కోసం స్వంత మేనమామను కత్తితో హత్య చేసిన సంఘటన చేవెళ్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. సీఐ లక్ష్మారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.... తంగడపల్లి గ్రామానికి చెందిన రూలఖాన్(58) భార్య పిల్లలతో కలిసి నగరంలో ఉండేవాడు. రెండు సంవత్సరాల క్రితం రూలఖాన్ ఆరోగ్యం బాగాలేకపోవడంతో స్వంత గ్రామమైన తంగడపల్లికి వచ్చి ఉంటున్నాడు. ఆరోగ్యం బాగుపడడంతో తనకు ఉన్న భూమిలో వ్యవసాయం చేస్తూ గ్రామంలో ఒక్కడే ఉంటున్నాడు. అక్క కొడుకు ఖాజాపాష అప్పుడప్పుడు రూలఖాన్ దగ్గరికి వచ్చి వెళ్లేవాడు. డబ్బులు కావాలని పలుమార్లు మేనమామను అడిగాడు. గురువారం సాయంత్రం ఖాజాపాష తన స్నేహితులు షేక్‌ముస్తఫా, అఫ్జల్‌తో కలిసి తంగడపల్లి గ్రామానికి స్కూటీపై వచ్చారు. రాత్రి సమయంలో మామతో మాట్లాడుతూ డబ్బులు అడిగే విషయంలో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. తన వెంట తెచ్చుకున్న కత్తితో మేనమామ రూలఖాన్‌పై దాడి చేసి హత్య చేశాడు. అనంతరం ఇంటికి దూరంగా పెట్టిన స్కూటీని తీస్తుండగా గ్రామస్థులు గమనించారు. అనుమానం వచ్చిన గ్రామస్థులు వెంట పడ్డారు. వెంట పడడంతో స్కూటీని వదిలి ఖాజాపాష అతని స్నేహితులు పరారయ్యారు. గ్రామస్థులు హత్య విషయం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని పంచానమా నిర్వహించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భార్య జాకీయాబేగం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. హత్య చేసి పరారైన ఖాజాపాషను అదుపులోకి తీసుకుంటామని సీఐ తెలిపారు.

# మీర్పేట్ 13వ డివిజన్ కార్పొరేటర్ అరెస్టు

- మోసం చేయడంలో దిట్టా... బోగస్ కాగితాలతో నమ్మించారు
- అరెస్టు చేసి నరెంద్ర కుమారు (నందు) ను రిమాండ్ కు తరలింపు



బాలాపూర్ మేజర్ న్యూస్( జూన్ 14): మీర్పేట్ కార్పొరేషన్ 13వ డివిజన్ నరేంద్ర కుమార్( నందు) ను అరెస్టు చేసి రిమైండ్ కు తరలించారు. చిత్తోజు కృష్ణ అనే వ్యక్తికి మీర్పేట్ కార్పోరేటర్ అయిన నరేంద్ర కుమార్ నందు 13వ డివిజన్ కార్పొరేటర్ పరిచయమై తాను రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుంటానని నమ్మించి తనను కూడా రియల్ ఎస్టేట్లో పెట్టుబడి పెడితే అధికంగా లాభం ఉంటుందని నమ్మించి అతని దగ్గర నుండి సుమారు 5 కోట్ల రూపాయలు తీసుకొని అతనిని మోసం చేయాలని ఉద్దేశంతో సర్వే నెంబర్ 76అ,74ఆ, 76ఆ,75ఆ,74ఇ, 74అ,75ఇ,75అ, గల భూమి 6 ఎకరాల 17 గుంటల కొంగరకలాన్ లో భూమి తుమ్మల ధీరజ్ రెడ్డి తోట మాధవరెడ్డి గుండా శ్రీకాంత్ అని వ్యక్తులు చిత్తూజు కృష్ణ, బొడ్డుపల్లి సతీష్ కుమార్ నవీన్ కుమార్ అని వారికి అగ్రిమెంటు సేల్ చేసినట్లు నాన్ జ్యుడీషియల్ స్టాంపులు సృష్టించి బోగస్ కాగితాలతో వారిని నమ్మించడం జరిగిందని పేర్కొన్నారు. ఆ తర్వాత అట్టి పొలం రిజిస్ట్రేషన్ గురించి అతన్ని అడగగా పలుమార్లు వాయిదా వేయడం వలన వారు నేరుగా వెళ్లి తెలుసుకోగా అట్టి పొలం ఎవరికి అమ్మలేదని తెలిసింది. కావున ఇట్టి కేసులో నరేంద్ర కుమార్ (నందు) 13వ డివిజన్ కార్పొరేటర్ ని శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు మీర్పేట్ పోలీసులు తెలిపారు.

# మోడల్ స్కూల్‌లో డ్రగ్స్ సైబర్ క్రైమ్ అవగాహన సదస్సు



మహేశ్వరం,మేజర్ న్యూస్ (జూన్14): మోడల్ స్కూల్ మహేశ్వరంలో డ్రగ్స్ సైబర్ క్రైమ్ అవగాహన సదస్సు కార్యక్రమం సందర్భంగా శుక్రవారం విద్యార్థులకు డ్రగ్స్, సైబర్ నేరాల పైన సిఐ వెంకటేశ్వర్లు అవగాహన సదస్సులో పాల్గొన్ని మాట్లాడుతూ.. ప్రస్తుత రోజులలో విద్యార్థిని విద్యార్థులు డ్రగ్స్ మహమ్మారి మత్తులో పడి వారి యొక్క జీవితాలను కోల్పోతున్నారు అని అన్నారు. ఇంటర్నెట్ గేమ్స్ పట్ల ఆసక్తి పెంచుకొని ఆన్లైన్ గేమ్స్ ఆడటం ద్వారా విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు డబ్బులను కోల్పోవడం జరుగుతుందని అని, విద్యార్థుల్లో అవగాహన కల్పిస్తూ చెడు అలవాట్లకు గురికాకుండా ఇంట్లో కుటుంబ సభ్యులకు బంధుమిత్రులకు అవగాహన కల్పించాలని తెలిపారు. మంచి మార్గంలో నడిచి మంచిగా చదువుకోవాలని తల్లిదండ్రులకు మరియు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సై రవీందర్ పాఠశాల ప్రిన్సిపాల్ ధనుంజయ్,ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్‌గా మన్నెరాజు

### వైస్ చైర్మన్‌గా కాపర్తి మోహన్ కృష్ణలు ఎన్నిక



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 14)ః మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ గా మన్నె రాజు ఎన్నికయ్యారు. అలాగే, వైస్ చైర్మన్ గా కాపర్తి మోహన్ కృష్ణ లు ఎన్నికయ్యారు. జిల్లా ఫిషర్మెన్ కో – ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ మేనేజింగ్ కమిటి ఎన్నికలు మేడ్చల్ లోని ఆ శాఖ కార్యాలయంలో జరిగింది. డిప్యూటీ రిజిస్ట్రార్ నాగలింగాచారి, సీనియర్ ఇనస్పెక్టర్ హరి లు శుక్రవారం మేనేజింగ్ కమిటి ఎన్నికను నిర్వహించారు. జిల్లా మేనేజింగ్ కమిటి సభ్యులుగా, గోంగిడి సంతోషి, చిలుకూరి సత్యవతి, పి.లక్ష్మణ్, పి.దేవేందర్, మెడబోయిన వెంకటేష్, కె.రాము, యు. వేణు గోపాల్, టి.హనుమంతు, అలాగే పి.ఎస్.అనురాధ లు ఎన్నికయ్యారు. ఈ కమిటి 2029 జూన్ 12 వరకు అమలులో ఉంటుంది.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

- ఆర్బీఓఎల్ సీఈఓ శ్రీనివాస్ రెడ్డి



యాలాల మేజర్ న్యూస్ (జూన్ 14)ః మండల పరిధిలోని దేవనూర్ గ్రామానికి చెందిన బిక్కమ్మ మూర్తి అనారోగ్యంతో మృతి చెందిన విషయం దేవనూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఖాసీం ద్వారా విషయం తెలుసుకున్న ఆర్బిఓఎల్ సీఈఓ బుయ్యాని శ్రీనివాస్ రెడ్డి మృతుని కుటుంబానికి రూ 5000 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు,ఆ కుటుంబానికి తన సానుభూతి వ్యక్తం చేశారు.మృతుని కుటుంబానికి అందచేశారు.మృతుని కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు.ఈ కార్యక్రమంలో యువ నాయకులు ప్రవీణ్, నర్సింహా,తదితరులు ఉన్నారు.

# రైలు కిందపడి యువకుడి సూసైడ్



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్(జూన్ 14) : రైలు కిందపడి ఓ యువకుడు సూసైడ్ చేసుకున్న ఘటన ఘట్‌కేసర్ రైల్వే స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. రైల్వే పోలీసులు తెలిపిన ప్రకారం ఘట్‌కేసర్ రైల్వే స్టేషన్ సమీపంలోని ఎరుమల్లె వాగు వద్ద గుర్తుతెలియని యువకుడు(25–30) రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి రెండు కాళ్లు తెగిపడగా తల నుదుటిపై, వెనుక భాగాన తీవ్ర గాయాలు అయి అక్కడికక్కడే మృతి చెందినట్లు పేర్కొన్నారు. యువకుడి వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు. ఆర్థిక సమస్యలు కానీ, ప్రేమ విఫలమై గాని ఆత్మహత్యకు కారణం అయి ఉండవచ్చని రైల్వే పోలీసులు తెలిపారు. మృతుని ఆచూకీకై సికింద్రాబాద్ రైల్వే పోలీసులను సంప్రదించాలని పోలీసులు కోరారు.

# ప్లాట్ వివాదంలో ముగ్గురిపై కేసునమోదు

మేడిపల్లి మేజర్ న్యూస్ (జూన్ 14)ః అక్రమంగా ప్లాటు కబ్జాకు యత్నించిన ముగ్గురి పై కేసు నమోదైన సంఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన విరాల ప్రకారం ఉప్పల్ కు చెందిన బన్నాల ప్రవీణ్. సోలిపురం ముత్యం రెడ్డి. విక్రమ్ రెడ్డి పర్వతాపూర్ సాయిప్రియ నగర్ కాలని రోడ్డు నెంబర్–1, సర్వే నెంబర్–5,8,9 లో ఫ్లాట్ నెంబర్–12లో 200చదరపు గజాలు ప్లాట్ను 2004లో కొనుగోలు చేశారు. ఈ స్థలానికి జీపీఏ ఓల్డర్ సత్యనారాయణ, సుకేందర్ రెడ్డిలు అనే వ్యక్తులు సదరు ప్లాటును మరొకరికి డబుల్ రిజిస్ట్రేషన్ చేసి విక్రయించారు. అయితే ఆదివారం ఈ మొదటి రిజిస్ట్రేషన్ ప్లాటు తనస్థలం అంటూ చిలుముల జగదీశ్వర్ రెడ్డి,కొందరు వ్యక్తులు కలిసి ప్లాటువద్దకు వచ్చి హద్దురాళ్ళను తీసివేసి జేసీబీ సాయంతో చదును చేస్తుండగా అక్కడికి వెల్లిన ముత్యం రెడ్డి, ప్రవీణ్ను దుర్భాషలాడుతూ, బెదిరించడంతో వెంటనే మేడిపల్లి పోలీసులకు తన ప్లాటు దౌర్జన్యంగా ఆక్రమించేందుకు యత్నిస్తున్నారని పిర్యాదు చేశారు. దర్యాప్తు అనంతరం బెదిరింపులకు పాల్పడ్డ వ్యక్తి జగదీశ్వర్ రెడ్డి, ఇద్దరికీ ఒకే ప్లాటును విక్రయించి, రిజిస్ట్రేషన్ చేసి చీటింగ్ కి పాల్పడిన సత్యనారాయణ, సుకేందర్ రెడ్డిలపై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు మేడిపల్లి పోలీసులు తెలిపారు.

# ఫోటో మార్ఫింగ్‌కి పాల్పడిన వ్యక్తి అరెస్ట్

మేడిపల్లి మేజర్ న్యూస్ (జూన్ 14)ః

మైనర్ అమ్మాయికి సంబందించిన ఫోటోలను అశ్లీల చిత్రాలుగా మార్ఫింగ్ చేసి తనను ప్రేమించాలని లేదంటే సామాజిక మాంధ్యమాల్లో పోస్టు చేస్తానని బెదిరిస్తున్న యువకుడి అరెస్టు చేసి రిమాండ్కు తరలించిన సంఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జనగామ జిల్లా కొడకండ్ల గ్రామానికి చెందిన పి.అజయ్ కుమార్(ఫోటో డిజైనర్) ఓ మైనర్ అమ్మాయికి సంబందించిన పోటోలను అశ్లీల చింత్రంగా మార్చి ఫేక్ ఇన్స్టాగ్రాం, ఫేక్ వాట్సాప్ ద్వారా సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేస్తానని బెదిరించాడు. సదరు భాదిత అమ్మాయి పిర్యాదు మేరకు కేసునమోదు చేసుకున్న మేడిపల్లి పోలీసులు దర్యాప్తులో బాగంగా అజయ్ కుమార్ ను శుక్రవారం అరెస్టుచేసి రిమాండ్కు తరలిచినట్లు పోలీసులు తెలిపారు.

# రైతులకు ఇబ్బందులు కలిగిం చోద్దు

### తహసీల్దార్ తారాసింగ్

తాండూరు రూరల్ మేజర్‌న్యూస్ (జూన్ 14)ః రైతుల పొలాలకు వెళ్లేందుకు ఇబ్బం దులు గురి చేయోద్దని తహసీల్దార్ తారాసింగ్ అన్నారు శుక్రవారం మండల పరిధిలోని చంద్రవంచ గ్రామ శివారులో ఉన్న వివాదస్పద కాలువను పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీ ల్దార్ మాట్లాడుతూ... గ్రామ శివారు లోని సర్వే నెంబర్ 13లో పట్టదారు వేణు ఇష్టారీతిగా పొలాల మధ్య నుంచి పెద్ద కాలువలు తవ్వారు. ఇందుకు పక్క సర్వేనెంబర్ 12కు సంబంధి ంచిన అసైండ్ రైతులు ఫిర్యాదు చేశారన్నారు. రైతుల ఫిర్యాదు మేరకు క్షేత్రస్థాయిలో తవ్విన కాలువను పరిశీలించామని అన్నారు. అయితే పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించి తవ్విన కాలువ సర్వేనెంబర్ 13 ల ఉందా లేదా సర్వేనెంబర్ 12 ఉందా అనే విషయంపై సమగ్రంగా సర్వే నిర్వహించి చర్యలు తీసుకుంటామని అన్నారు. సర్వేనెంబర్ 13లో ఉంటే పట్టాదారు. పొలంలో ఉన్నట్లు, సర్వే నెంబర్ 12లో కాలువ ఉన్నట్లు తమ పరిశీలనతో తెలితే కాలువను పూడ్చి సి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఐ బాలరాజ్, రైతులు విజయ్, నర్సిములు, బాలప్ప, ఎల్లప్ప, అనంతప్ప, మంజురు ఉన్నారు.

## రక్తదాతలు కండి.. ప్రాణదాతలుగా మారండి

### రాందేవ్ వికేర్ బ్లడ్ సెంటర్లో రక్తదానం శిబిరం శిబిరం ఏర్పాటు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : రక్తదానం చేస్తున్న వారి మనసు చాలా గొప్పనైనధని డాక్టర్ కమలాకర్ రావు అన్నారు. అంతర్జాతీయ రక్తదాన దినోత్సవం సందర్భంగా రాందేవ్ ఆసుపత్రి వికేఆర్ బ్లడ్ సెంటర్లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రక్తదానం యొక్క అవస్యకతను పేషెంట్లకు , అటెండర్లకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛందంగా సంపత్ అనే వ్యక్తి 300 సార్లు రక్తదానం చేసిన చేసిన సందర్భంగా ఆయనను సన్మానించారు. అనంతరం డాక్టర్ కమలాకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రక్తదానం చేసి మరోకరికి ప్రాణదాతలుగా మారాలన్నారు. ఆపద సమయంలో విలువైన రక్తాన్ని దానం చేసి ఎంతమంది ప్రాణాలను నిలబెడుతున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వికేఆర్ బ్లడ్ సెంటర్ డైరెక్టర్ సుమన మాట్లాడుతూ రక్తదానం చేసి మరోకరిని అనారోగ్యం నుంచి కాపాడుతున్నారని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని కోరారు. ఎక్కువ మందికి సరైన సమయంలో రక్తం దొరకక ప్రాణాలు కోల్పోతున్నారన్నారు.

## కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా తమలపాకుల హర్షలత నియామకం..

ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ : రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా మహేశ్వరం నియోజకవర్గం ఆర్. కె.పురం డివిజన్ కు చెందిన తమలపాకుల హర్షలత నియమిస్తూ శుక్రవారం కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షులు చల్లా నర సింహారెడ్డి ఉత్తర్వులు జారీ చేసి నియామక పత్రాన్ని అందజేశారు.. ఈ సందర్భంగా హర్షలత మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరువయ్యేలా నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

## దర్గా అభివృద్ధికి నిధులు మంజూర్ చేయాలని వినతి



'కడా' ప్రత్యేకాధికారికి వినతి పత్రం ఇస్తున్న మైనారిటీ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 14):

కొడంగల్ పట్టణ శివారులోని కోస్గి రోడ్డులో గల షేక్ సాహెబ్ పహడి దర్గా అభివృద్ధికి రూ.1 కోటి మంజూర్ చేయాలని మైనారిటీ నాయకుడు ఎస్ఎం.గౌసన్ ఆధ్వర్యంలో శుక్రవారం కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ ఆథారిటీ (కడా) ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డికి వినతి పత్రం అందించారు. ఎంతో చరిత్ర కలిగిన షేక్ సాహెబ్ పహడి దర్గాలో సౌకర్యాల లేమితో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. దర్గాకు వెళ్లేందుకు రోడ్డు తదితర సౌకర్యాల కల్పన కోసం నిధుల మంజూర్ కోసం సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ అధ్యక్షుడు షేక్ షఫీ అహ్మద్, మైనారిటీ నాయకులు సయ్యద్ ఇసాక్‌పాష, అబ్దుల్ జబ్బార్, సయ్యద్ ఖైరత్ అలీ ఖాద్రి, అబ్దుల్ ఖయ్యూమ్, ఖాలేద్, ఎండీ.షబ్బీర్ అలీ, కరీం అష్రఫి, ఎండీ.హబీబ్, ఎండీ.హుసేనీ, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

# అమృతవల్లికి అరుదైన గౌరవం...

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః 'మన సంస్కృతి' నిర్వహించిన రాష్ట్రస్థాయి ప్రతిభా పరీక్షలో 'అమృతవల్లి' వరుసగా ఆరు సార్లు విజేతగా నిలిచింది.సీబీఎస్ఈ పదోతరగతి తెలుగు పరీక్షలో100కు 99 మార్కులు సాధించింది అమృతవల్లి. మలేషియా యునైటెడ్ హెరిటేజ్ ఆర్ట్స్ కల్చరల్ సంస్థ , మన సంస్కృతి సంస్థలు సంయుక్తగా పరీక్షలు నిర్వ హించాయి.మలేషియా కులా లామ్‌పూర్‌లో ఈనెల 17న ఈ పురస్కారాన్ని ప్రదానం చేస్తారు.అమృతవల్లి 12 వ తరగతి చదువుతుంది.ఈ అవార్డు పట్ల విజయ్ ప్రకాశ్(స్కూల్ డైరెక్టర్),తల్లిదండ్రులు సత్యనారాయణమూర్తి,సత్యవాణి , ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేసారు.

# విద్యార్థులకు పండ్లు,పలకలు పంపిణి..

### తెలంగాణ జనసమితి నరసయ్య

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః తెలంగాణ జనసమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం.నరసయ్య పుట్టినరోజు వేడుకలను వినూత్నంగా జరిపారు.అరుంధతి నగర్ అంగన్‌వాడి కేంద్రంలో విద్యార్థులకు పండ్లు , పలకలు పంపిణీ చేసారు. నాంపల్లి పార్టీ కార్యాలయంలో తెలంగాణ జనసమితి రాష్ట్ర అధ్యక్షుడు నరసయ్యకు శుభాకాంక్షలు తెలిపారు. జి.రవీందర్ యాదవ్ (గాంధీనగర్),కాకునూరి సుధాకర్ (అడిక్‌మెట్), అజయగ్‌గౌడ్(కవాడిగూడ), జయపాల్‌రెడ్డి(నగర ఉపాధ్యక్షుడు), జస్వంత ్‌కుమార్(నగర బీసీ సెల్ అధ్యక్షుడు),పి.సుధాకర్(నగర కార్యదర్శి) ,రామచందర్, చంద్రగిరి సత్యనారాయణ, సలీంపాషా,లక్ష్మణ్,సురేశ్, హనుమంత్‌రెడ్డి, నరసింహ,సందేశ్ పవన్,కేవీ నగర,రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

## అరుదైన ప్యాంక్రియాటిక్ ట్యూమర్ (కణితి) శస్త్రచికిత్స

హైదరాబాద్ ,మేజర్ న్యూస్: 45 సంవత్సరాల వయస్సు ఉన్న మహిళ పొత్తికడుపు నొప్పితో బాధపడుతూ, మెడికవర్ హాస్పిటల్స్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శ్రీమన్ నారాయణ యర్రారపు ని సంప్రదించారు. రోగిని పరీక్షించిన డాక్టర్ ఆమెకి సిటి స్కాన్ చేయించుకోమన్నారు. స్కానింగ్ లో ప్యాంక్రియాటిక్ ప్రాంతంలో సాలిడ్ సూడోపపిల్లరీ ఎపిథీలియల్ నియోప్లాజమ్ అనే అరుదైన ప్యాంక్రియాటిక్ ట్యూమర్(కణితి ) ఉన్నదని నిర్ధారించారు. కణితి యొక్క సంక్లిష్ట అరుదైన దృష్ట్యా విప్పుల్స్ ప్రక్రియ (ప్యాంక్రియాటికోడ్యుడెనెక్టమీ) చేయాలని నిర్ణయించారు. డాక్టర్ శ్రీమన్ నారాయణ యర్రారపు వైద్య నిపుణుల బృందం సుమారు 4 గంటలు శ్రమించి విజయవంతంగా కణితిని తొలగించి చికిత్స విజయవంతం చేశారు. అనంతరం డాక్టర్ మాట్లాడుతూ, సాధారణంగా పదిమందిలో ఒక్కరికి కనిపించే ఈ యొక్క కణుతులు,సగటు వయస్సు 30–40 సంవత్సరాల వయస్సు గల యువతులలో ప్రధానంగా సంభవిస్తుంది. చాల మందికి అవి 3 నుంచి 4 సెం.మీ పరిమాణంలో మాత్రమే ఉంటాయి. కానీ ఈమెకు ప్యాంక్రియాస్, పోర్టల్ సిర యొక్క తలపై దట్టంగా 10%ఇ%6 సెం.మీ కణితి గుర్తించారు. కణితులు తరచుగా ప్యాంక్రియాస్ యొక్క శరీరం తోకలో ఉత్పన్నమవుతాయి, కానీ ఈమెకు ప్యాంక్రియాస్ యొక్క తలపై ఉందని అన్నారు. ఈ కణితులకు కారణం చాలా వరకు తెలియదు కానీ ఇవి ప్యాంక్రియాస్ లోని సూక్ష్మ క్రిమి కణాల నుండి ఉద్భవించాయని భావించడం జరుగుతుందని తెలిపారు. శస్త్రచికిత్స అనంతరం రోగి 3 రోజుల్లోనే కోలుకున్నది 5రోజుల్లో డిశ్చార్జ్ చేశారు.బేగంపేట సెంటర్ హెడ్ డాక్టర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ, అత్యాధునిక సదుపాయాలు, పరికరాలు అనుభజ్ఞులైన డాక్టర్స్ వల్లనే ఇటువంటివి సాధ్యమవుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా శ్రీమన్ నారాయణ యర్రారపు బృందాన్ని అభినందించారు.

# ఫోటోగ్రాఫర్ లింగంపై దాడిచేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి



ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (జూన్ 14): ఫోటోగ్రాఫర్ లింగంపై దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని ఫోటో మరియు వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏర్పుల మల్లేశ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు యాద్రాద్రి భువనగిరి జిల్లా సంస్థానం నారాయణపురం మండలం పుట్టపాక గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ లింగంపై ఒక సారీ ఫంక్షన్ లో సెల్ పోన్ లో ఫోటోలు తీయలేదని ఫోటోగ్రాఫర్ లింగంపై పంక్షన్ కు వచ్చిన బంధువులు దాడి చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ ఫోటో మరియు వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు జంగిలి దాసు ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ఫోటో మరియు వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏర్పుల మల్లేష్ హాజరై మాట్లాడుతూ... ఈ నెల 9 వ తారీఖున సంస్థ నారాయణపురం పొలమోని లింగస్వామి ఫోటోగ్రాఫర్ సారీ ఫంక్షన్ ఫోటోలు తీయడానికి వెళ్లాడని, అక్కడికి ఫంక్షన్ కు వచ్చిన బంధువులు సెల్ఫోన్లో ఫోటోలు తీయలేదని కొంతమంది వ్యక్తులు ఫోటోగ్రాఫర్ పై దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు. సంఘటనపై ప్రభుత్వం దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఉదయం నుండి సాయంత్రం ఫంక్షన్ అయిపోయేంత వరకు ప్రోగ్రాం కష్టమర్లకు చాటిపైడ్ చేస్తామని తెలిపారు. కానీ సెల్ఫోన్ లో ఫోటోలు తీయలేదని ఫోటోగ్రాఫర్ లింగంపై దాడి చేయడం అత్యంత బాధాకరమని అన్నారు. డాడీ చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఫోటోగ్రాఫర్ వీడియో గ్రాఫర్లను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని, ప్రత్యేక రక్షణ కల్పించాలని కోరారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఫోటో మరియు వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు అజయ్, సంజీవ, యాదగిరి, రాములు, అరుణ్, శ్రీశైలం, రవి తదితరులు పాల్గొన్నారు.

## నేడు కొత్తపేట గ్రామ ఉన్నత పాఠశాలకు ఎమ్మెల్యే విర్లపల్లి శంకర్ రాక

### కేశంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ వీరేశం పిలుపు





కేశంపేట్, మేజర్ న్యూస్ (జూన్ 14): మండల కేంద్రం లోని కొత్త పేట గ్రామ పంచా యతీ లో గల ఉన్నత పాఠ శాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తులు (స్కూల్ యునిపామ్స్) మరియు పాఠ్య పుస్తకాలు అందించడానికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శనివారం ఉదయం 9 గంటలకు కొత్తపేట రావడం జరుగుతుంది అని కేశంపేట్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కూడా వీరేశం ఓ ప్రస్థానంలో తెలిపారు. వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ నాయకులు యం పీ టీ సీ లు మరియు మాజీ సర్పంచ్ లు గ్రామ కమిటీ అధ్యక్షులు,మహిళ నాయకులు,యువజన నాయకులు,వివిధ కాంగ్రెస్ అనుబంధ నాయకులు కార్యకర్తలు అందరూ పల్గొన్ని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని పిలుపునిచ్చారు..

# యువకుడి దారుణ హత్య

### ★ కత్తులతో దాడి చేసి పరారు ★ కేసు నమోదు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 14):కత్తులతో పొడిచి యువకుడిని దారుణంగా హత్య చేసిన ఘటన బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.హాఫీజ్ బాబా నగర్ కు చెందిన మొహమ్మద్ సమీర్ ను గురువారం అర్ధరాత్రి రాయల్ కాలనిలో ఐదుగురు వ్యక్తులు మాట్లాడుతామని పిలిచి కత్తులతో దాడి చేసి పరారు అయ్యారు. బాలాపూర్ పోలీసులు, స్థానికులు, మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం. హాఫిజ్ బాబా నగర్ కు చెందిన మొహమ్మద్ మునీర్ కుమారుడు మొహమ్మద్ సమీర్ (19)డెకొరేషన్ పని చేస్తుంటాడు.గురువారం రాత్రి రాయల్ కాలనిలో హత్య జరిగిందని స్థానికులతో సమాచారం అందుకున్న బాలాపూర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. క్లూస్ టిమ్,డాగ్ స్క్వాడ్ ద్వారా ఆధారాలు సేకరించారు. అనంతరం మృతదేహాన్ని ఉస్మానియా మార్చురికి తరలించారు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.పాత బస్తి హఫీజ్ బాబా నగర్ లో సమీర్ ఇంటి ప్రక్కన ఉండే మహిళ వద్దకు ఓ యువకుడు తరుచుగా వస్తున్నాడు.సమీర్ ఆ యువకునికి రావద్దని హెచ్చరించాడు.దీనితో ఆ యువకుడుపై కక్ష పెంచుకున్నాడు.సమీర్ ను అడ్డు తొలిగించాలని ప్రణాళిక వేసుకొని, స్నేహితులతో కలసి మాట్లాడు కుందామని గురు వారం ఆయువకుడుని పిలిచాడు.సమీర్ ఇప్పుడే వస్తానని ఇంటి నుంచి వెళ్లిన తర్వాత బాలాపూర్ రాయల్ కాలనీ గుర్రం చెరువు నిర్మనుష్య ప్రాంతంకు అందరు చేరుకున్న తర్వాత, యువకుడు ఆగిన వెంబడే తనతో తెచ్చుకున్న కత్తితో దాడి చేశాడు.సమీర్ తప్పించుకునేందుకు యత్నించాడు.కేకలు పెట్టడంతొ స్థానికులు అక్కడికి చేరుకొని తీవ్ర గాయల పాలైన సమీర్ ను ఓవైసి ఆసుపత్రికి తరలిస్తుండగామార్గ మధ్యంలో మృతి చెందాడు.సమాచారం అందుకొని సంఘటన స్థలానికి చేరుకున్న బాలాపూర్ పోలీసులు మృతదేహాన్ని మార్చురికి తరలించి, పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.కేసు నమోదు చేసుకున్న బాలాపూర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.నిందితులు లొంగిపోయినట్లు సమాచారం. ప్రేమ వ్యవహారం నేపథ్యంలో హత్య జరిగి ఉంటుందని అనుమానం.మృతుని తండ్రి మొహమ్మద్ మునీర్ సంఘటన స్థలంకు చేరుకొని మీడియాతొ మాట్లాడుతూ. తన కొడుకు ఎవరితో గొడవలు లేవని కుటుంబం మొత్తం గురువారం దర్గాకు వెళ్లి రాత్రి తిరిగి ఇంటికి చేరుకున్నామన్నాడు. రాత్రి భోజనం చేసిన తర్వాత తన కొడుకుకు ఎవరో ఫోన్ చేస్తే కొద్దీ సెపట్లో వస్తానని ఇంటి నుంచి పోయిన తర్వాత మధ్య రాత్రి తన కొడుకు పై దాడి జరిగినప్పుడు సమీర్ తనకు ఫోన్ కలిపి క్రింద పడిపోవడం తొ స్థానికులు తనకు ఫోన్ లో హత్య జరిగిందని తెలపడంతొ సంఘటన స్థలంకు చేరుకున్నామని,నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు.



## నీట్ పరీక్షను రద్దు చేసి మరల నిర్వహించాలి : నంద కిషోర్



ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (జూన్ 14): నీట్ పరీక్షను రద్దుచేసి మరలా నిర్వహించాలని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎన్ఎస్యుఐ అధ్యక్షుడు నందకిషోర్ అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఇటీవల విడుదల అయిన నీట్ ఫలితాల్లో అవకతవకలు జరిగిన కారణంగా నిరసన చేస్తూ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల విడుదల అయిన నీట్ ఫలితాలలో అవకతవకలు జరిగిన కారణంగా అనేక మంది విద్యార్థులు ఆందోళనతో ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలు మనకు విదితమే,ఈ సందర్భంగా నీట్ పరీక్షల్లో జరిగిన అవకతవకల దృశ్య ఆ పరీక్షను వెంటనే రద్దు చేసి మరల నిర్వహించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వనికి పార్టీల పొత్తులపై ఉన్న శ్రద్ధ ,విద్యార్థుల భవిష్యత్తుపై లేదని, జరిగిన ఆత్మహత్యలకు ముమ్మాటికీ కేంద్ర ప్రభుత్వం మరియు నేషనల్ టెస్ట్ ఏజెన్సీ కారణం అని ,విద్యార్థులకు సరియైన న్యాయం చేయకపోతే ఎన్ఎస్యుఐ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎన్ఎస్యుఐ నాయకులు అయాన్,అనాస్, ప్రభాస్ , అజయ్, సాయి, అమిత్, వంశి తదితరులు పాల్గొన్నారు.

# యువతి అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 14):యువతి అదృశ్యమైన సంఘటన పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. వివరాల ప్రకారం. బాలాపూర్ మండలం మామిడిపల్లి గ్రామంలో నివాసముండే సావుర్ల సుగుణమ్మ నాలుగు సంవత్సరాల క్రితం వికారాబాద్ జిల్లా నుండి జీవనోపాధి కోసం కుటుంబ సభ్యులతో మామిడిపల్లి గ్రామానికి వచ్చారు. ఆమెకు ఇద్దరు కొడుకులు,ఒక కూతురు ఉన్నారు. ఆమె కుమార్తె సావుర్ల చంద్రకళ వయస్సు 18 సంవత్సరాలు. పదవ తరగతి పూర్తి చేసి ఇంట్లోనే ఉంటుంది. శంషాబాద్ లోని జిఎంఆర్ స్కూల్లో గార్డెన్ గా పనిచేస్తున్న సుగుణమ్మను ఆమె కుమార్తె పని వద్ద వదిలి ఇంటికి వచ్చింది.ఈనెల 13న సుమారు నాలుగు గంటల సమయంలో ఆమె కుమార్తె తన పాఠశాలకు వచ్చి ఆమెను ఇంటి వద్ద దింపింది. తర్వాత ఆమె కూతురు బాలాజీ స్వామి గుడికి కాలినడకన వెళ్లి ఇంటికి తిరిగి రాలేదు. దీంతో ఆమె గురించి కుటుంబ సభ్యులు చుట్టుపక్కల ప్రాంతాలలో బంధువుల వద్ద వెతికిన ఫలించలేదు. కావున తగు చర్యలు తీసుకోవాలని సుగుణమ్మ పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఒబేదుల్లా కోత్వాల్‌కు సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేష్ సత్కారం



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూన్ 14): తెలంగాణ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్‌ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి అభినందించినట్లు ఆమనగల్లు సింగిల్‌విండో చైర్మన్, ఉమ్మడి మహబూబ్‌నగర్ డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ నుండి మైనార్టీల బలోపేతానికి డిసిసిబి బ్యాంకుల ద్వారా గాని, సొసైటీల ద్వారా గాని నిధులు కేటాయించాలని ఒబేదుల్లా కొత్వాల్‌ను కోరినట్లు ఆయన వివరించారు. మైనార్టీల బలోపేతానికి కేటాయించిన కార్పొరేషన్ నిధులను డిసిసిబి ద్వారా లబ్ధిదారులకు అందేలా కృషిచేయాలని మైనార్టీ కార్పొరే షన్ చైర్మన్‌ను కోరినట్లు గంప వెంకటేష్ వెల్లడించారు. ఒబేదుల్లా కొత్వాల్‌ను కలిసి సత్కరించినవారిలో గంప వెంకటేష్ వెంట నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, రంగారెడ్డి తదితరులు ఉన్నట్లు ఆయన వివరించారు.

# ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య

### -సీతారాంపూర్ ప్రాథమిక పాఠశాలలో అక్షర అభ్యాస కార్యక్రమం - ఎంపిటిసి కుమ్మరి చెన్నయ్య



షాబాద్ మేజర్ న్యూస్(14):షాబాద్ మండల పరిదిలోని సీతారాంపూర్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. .తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నిర్వహిస్తున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో భాగంగా సీతారాంపూర్ ప్రాథమిక పాఠశాలలో అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ... ఇందులో భాగంగా 1వ తరగతిలో చేరిన విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించడం చేయించారని తెలిపారు. గొప్ప గొప్ప వ్యక్తులందరూ ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారేనని, ప్రభుత్వ పాఠశాలలో శిక్షణ పొందిన ప్రావీణ్యం గల ఉపాధ్యాయులు బోధన చేస్తారని, విద్యార్థులు స్వేచ్ఛగా విద్యను అభ్యసించే వాతావరణం ఉంటుందని ప్రభుత్వమే అన్ని ఉచితంగా ఇస్తుందని పాఠ్యపుస్తకాలు, యూనిఫార్మ్, మధ్యాహ్న భోజన పథకం ,అందుబాటులో ఉంటాయి అని ఎంపిటిసి కుమ్మరి చెన్నయ్య తెలిపారు ఎంఎన్ఓ సార్ మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తెలియజేయడం జరిగింది. పాఠశాల అభివృద్ధిని విద్యార్థుల ప్రతిభను మెచ్చుకున్నారు ఈ కార్యక్రమములో ఎం యన్ఓ లక్ష్మణ్ నూతనంగా విచ్చేసిన తాళ్లపల్లి స్కూల్ ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి గ్రామ కార్యదర్శి మల్లేష్ , అంగన్వాడీ టీచర్ మీనా, సిఆర్పి దుర్గేశ్ ఏఏపీసీ చైర్మన్ నర్సమ్మ, ఆశా వర్కర్ రజిత, మహిళా సంఘం సభ్యురాలు రాధిక, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ యువజన సంఘాల నాయకులు ,ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజాపాలనను నిర్వీర్యం చేసేలా అధికారుల అలసత్వం తగదు

▶▶ సమయపాలన పాటించని మాడ్గుల తహసీల్దార్ , ఉద్యోగులపై ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త పాండుగౌడ్ మండిపాటు

▶▶ మండల పాత్రికేయులు , తాజా మాజీ ఉపసర్పంచ్‌తో కలిసి తహసీల్దార్, ఎంపిడిఓ, వ్యవసాయశాఖ కార్యాలయంతో పాటు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించిన ఎంపిటిసి ▶▶ తహసీల్దార్ కార్యాలయంలో ఇద్దరు జూనియర్ అసిస్టెంట్లు, ఒక ఆపరేటర్ మాత్రమే అందుబాటులో ఉండడంపై ఆర్డీఓకు ఫిర్యాదు

▶▶ అనంతరం వ్యవసాయశాఖ కార్యాలయం, పిహెచ్‌సిని సందర్శించి ఇబ్బందులు తెలుసుకున్న పాండుగౌడ్, మిద్దె రాములు



తహసీల్దార్ సునిల్‌తో సమయపాలన గురించి నిలదీస్తున్న పాండుగౌడ్

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 14): తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సబ్బండవర్గాల అభ్యున్నతిని కాంక్షిస్తూ అందిస్తున్న ప్రజాపాలనను నిర్వీర్యం చేసేలా మాడ్గుల మండలంలోని వివిధ ప్రభుత్వశాఖల అధికారులు, ఉద్యోగులు విధుల పట్ల అలసత్వం వహిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు మాడ్గుల ఎంపిటిసి సభ్యులు, ఎంపిటిసిల ఫోరమ్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త పాండుగౌడ్ అన్నారు. మాడ్గుల మండల తహసీల్దార్ కార్యాలయంలో అధికారులు , ఉద్యోగులు సమయపాలన పాటించకపోవడంపై వివిధ దినపత్రికల్లో వెలువడిన కథనాలు, స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు శుక్రవారం ఉదయం 11గంటలకు తాజా మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు, స్థానిక నాయకులతో కలిసి పాండుగౌడ్ తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఆ సమయంలో కార్యాలయంలో ఇద్దరు జూనియర్ అసిస్టెంట్లు, ఒక ధరణి ఆపరేటర్ మినహా ఇతర అధికారులు, ఉద్యోగులు లేకపోవడంతో పాండుగౌడ్ ముందుగా తహసీల్దార్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా 11గంటల అనంతరం తాను కార్యాలయానికి వస్తున్నట్లు తహసీల్దార్ తెలుపడంతో వెంటనే ఇబ్రహీంపట్నం ఆర్డీఓకు పాండుగౌడ్ ఫోన్ చేసి తహసీల్దార్ కార్యాలయంలో అధికారులు, ఉద్యోగులు అందుబాటులో లేకపోవడాన్ని వివరించిన అనంతరం 11గంటల 23 నిమిషాలకు తహసీల్దార్ సునిల్ ఆదర బాదరగా కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయ పనివేళలు, కనీసం ఉద్యోగులు అందుబాటులో లేకపోవడం గురించి ఎంపిటిసి పాండుగౌడ్ తహసీల్దార్‌తో నిలదీయగా తాను రెండు గంటలు ప్రయాణం చేసి మాడ్గులకు రావాల్సివుంటుందని, రాత్రి 2గంటల వరకు తనతో పాటు నాయబ్ తహసీల్దార్, ఇతర ఉద్యోగులు ఇబ్రహీంపట్నం ఆర్డీఓ కార్యాలయంలో పనిచేయడం జరిగిందని, కొందరు కార్యాలయ ఉద్యోగులు డిపార్ట్‌మెంట్ పరీక్షలు రాస్తున్నారని తహసీల్దార్ బదులిచ్చారు. అంతలోనే తహసీల్దార్ సునిల్‌కు ఆర్డీఓ ఫోన్‌చేసి వాకబు చేయగా తాను కార్యాలయంలోనే ఉన్నట్లు చెప్పి ఒకింత అసహనానికి గురైన ఆయన తమ కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది విధిగా సమయపాలన పాటించేలా చర్యలు చేపడ్తానని ఎంపిటిసి పాండుగౌడ్‌కు వివరించారు. దీంతో ఎంపిటిసి, మాజీ ఉపసర్పంచ్, స్థానిక నాయకులు ఎంపిడిఓ కార్యాలయం, వ్యవసాయశాఖ కార్యాలయంతో పాటు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ క్షేత్రపర్యటనలో ఉండగా సూపరింటెండెంట్ సరస్వతి, సీనియర్ అసిస్టెంట్ మాధవి, కార్యాలయ ఉద్యోగులు ఉన్నారు. అదే విధంగా వ్యవసాయశాఖ అధికారి గౌతమ్‌ను కలిసి నకిలి విత్తనాలు అరికట్టేందుకు చేపట్టిన చర్యలను పాండుగౌడ్ తెలుసుకున్నారు. అనంతరం పిహెచ్‌సికి చేరుకోగా డాక్టర్ మోహన్,, హెచ్‌ఈఓతో పాటు ల్యాబ్ టెక్నిషియన్ మనోహర్‌రెడ్డిలు ఆసుపత్రిలో విద్యుత్ లైట్లు, ఫ్యాన్లు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు , ఆసుపత్రి అభివృద్ధి నిధులు ప్రభుత్వం ద్వారా విడుదల కాకపోవడంతో పిహెచ్‌సి ఉద్యోగులు, సిబ్బంది తమ వేతనం నుండి 500 రూపాయల చొప్పున ప్రోగుచేసి సమస్యలు పరిష్కరించుకుంటున్నట్లు పాండుగౌడ్‌తో తెలిపారు. దీంతో పాండుగౌడ్ వెంటనే స్పందించి మాడ్గుల పంచాయతి కార్యదర్శి జంగయ్యతో మాట్లాడి రెండు విద్యుత్ లైట్లను ఏర్పాటుచేయించారు. అదేవిధంగా అంబులెన్స్ నిర్వాహణ ఖర్చుకు ఇబ్బందులు పడుతున్నట్లు గురించి కొత్త పాండుగౌడ్ దృష్టికి తేగా వెంటనే ఆయన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి ఫోన్‌ద్వారా విషయాన్ని తెలిపేందుకు కాల్‌చేయగా ఆయన సమావేశంలో ఉన్నట్లు వ్యక్తిగత కార్యదర్శి తెలిపారని పాండుగౌడ్ వివరించారు. అనంతరం ఆసుపత్రిలో ఇబ్బందుల గురించి ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డితో మాట్లాడారు. ఈ సందర్భంగా కొత్త పాండుగౌడ్ మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వశాఖల అధికారులు తమ విధుల పట్ల అలసత్వం చూపుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రజాపాలనను నిర్వీర్యం చేస్తున్నట్లు మండిపడ్డారు. అన్ని శాఖల అధికారులు , ఉద్యోగులు అందుబాటులో ఉంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండ చూడాలని, లేనిపక్షంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ద్వారా ఉన్నతాధికారులకు నివేదించి విధుల పట్ల అలసత్వం వహించే అధికారులు , ఉద్యోగులపై చర్యలు చేపట్టేలా చూస్తామని పాండుగౌడ్ హెచ్చరించారు. ఆయా కార్యాలయాలు సందర్శించిన సమయంలో పాండుగౌడ్, మాజీ ఉపసర్పంచ్ మిద్దె రాములు వెంట స్థానిక నాయకులు ఉన్నారు.



తహసీల్దార్ కార్యాలయ ఉద్యోగులులేకపోవడంతో ఆర్డీఓకు ఫిర్యాదు చేస్తున్న నేతలు



పిహెచ్‌సి ఆవరణలో విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయిస్తున్న ఎంపిటిసి



ఆసుపత్రిలో ఇ బ్బందులు తెలుసుకుంటున్న పాండుగౌడ్, మిద్దె రాములు

# అక్రమ మైనింగ్ పనులను నిలిపివేయాలంటు ఆర్డీఓకు వినతి

## ఎలాంటి అనుమతులు లేకుండానే అక్రమంగా రైతుల పొలాల్లో తవ్వకాలు



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జూన్ 14) : మండల పరిధిలోని చీపునుంతల గ్రామ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండానే అక్రమ మైనింగ్ తవ్వకాలు జరుగుతున్నాయని ఎన్నిసార్లు అధికారులకు చెప్పిన పట్టించుకోలేదని శుక్రవారం ఆర్డీఓకు వినతి పత్రం అందజేశారు. గ్రామంలోని సర్వేనంబర్ 22లో 42 ఎకరాల భూమిలో ప్రభుత్వం రైతులకు ఇచ్చిన 32 ఎకరాల భూమిలోఅక్రమంగా మైనింగ్ పనులు చేపడుతున్నట్లు రైతులు ఆర్డీఓ సూరజ్ కుమార్‌కు వివరించారు. ఆర్‌టిఐ 2005 చట్టం ప్రకారం అక్రంగా పనులు కొనసాగిస్తున్న మైనింగ్‌కు ఎలాంటి అనుమతులు లేవని తెలిపారు. గతం నుండి స్థానిక అధికారులే మైనింగ్ యజమాన్యం పట్ల సానుకూలంగా ఉండి రైతులపై ఎన్నో కేసులు పెట్టి బెదిరింపులకు పాల్పడి వారిని పంట ఏసుకోకుండా వారి పొలాలలో మైనింగ్ రాళ్లను డంపింగ్ చేయడం జరిగిందని, అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోలేదని రైతులు వాపోయారు. మైనింగ్ చుట్టుపక్కల వ్యవసాయ భూములలోని బోరు బావులు కుంగిపోవడంతో పాటు తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ఎన్నిసార్లు పిర్యాదులు చేసిన అధికారులు పట్టించుకోవడం లేదని వారి ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన ఆర్డీఓ సూరజ్ కుమార్ మాట్లాడుతూ మైనింగ్ డిపార్ట్మెంట్‌కాని, రెవెన్యూ డిపార్ట్మెంట్‌వారు ఎవ్వరికి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని అక్రమంగా మైనింగ్ తవ్వకాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్డీఓ తెలిపినట్లు మైనింగ్ బాధిత రైతులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరమేష్, బాయ్ అమ్మ, నిర్మలమ్మ, బాలమ్మ, వీరప్ప, యాదయ్య, ఆశన్న, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# దాడి చేసిన వారిపై హత్య కేసు నమోదు



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జూన్ 14) : వ్యక్తిపై కుటుంబ సభ్యులు దాడి చేయడంపై హత్య కేసు నమోదు చేయడం జిగింది. ఆమన్‌గల్లు సర్కిల్ ఇన్పెక్టర్(సిఐ) ప్రమోద్ కుమార్ వివరాల ప్రకారం తలకొండపల్లి మండలం తుమ్మలకుంట గ్రామానికి చెందిన ముడవత్ పాండు అతని కుటుంబ సభ్యులు బార్య శాంతి, కుమారుడు శ్రీహరికి కొద్ది రోజుల నుంచి కుటుంబ విషయంలో గొడవలు జరుగుతుండేవారు. బుధవారం మృతుడు పాండు కుటుంబ సభ్యులకు రాత్రి అంతా ఇంట్లో గొడవ జరిగింది. గొడవల్లో సహనం కోల్పోయిన అతని భార్య శాంతి, కుమారుడు శ్రీహరి ఇద్దరు కలిసి కట్టెలతో చేతులతో విచక్షణ రైతంగా పాండును చావు దెబ్బలు కొట్టారని తెలిపారు. అపమారక స్థితిలో ఉన్న పాండునాయక్‌ను తల్లి కుమారుడు ఇద్దరు కలిసి చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని విశ్వాస్ హాస్పిటల్ కు అటునుండి కామినేని హాస్పిటల్‌కు తీసుకవెల్లగా డాక్టర్ల సలహా మేరకు మెరుగైన చికిత్సకై ఉస్మానియా హాస్పిటల్‌లో అడ్మిట్‌చేయగా అక్కడ చికిత్స పొందుతూ గురువారం రాత్రి 10 గంటల సమయంలో చనిపోయావడంతో మృతి చెందిన పాండు తమ్ముడు ముడవత్ రాయుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ప్రమోద్ కుమార్ తెలిపారు.

# శాంతి భద్రత పరరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత : సీఐ మక్బుల్ జానీ

కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 14):ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ శాంతి భద్రతల పరిరక్ష ణకు కృషి చేస్తామని సీఐ మక్బుల్ జానీ అన్నారు. శుక్రవారం మండలంలోని అగర్‌మియాగూడ గ్రామ నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో సీఐని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ... గ్రామాలలో నేరాలను అదుపు చేయడంలో కీలక పాత్ర పోషించాలని, అసాంఘీక కార్యకలాపాల పాల్పడే వారి పట్ల అప్రమత్తంగా ఉంటూ నిఘా ఉంచాలని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు ఆకర్షితులు కాకుండా చూడాలని సీఐ పేర్కొన్నట్లు వారి వివరించారు. కార్యక్రమంలో ఎస్.ఐ శ్రవణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈర్లపల్లి శ్రీకాంత్‌రెడ్డి, ఈ.దిలీప్ రెడ్డి, జి.కిరణ్ కుమార్‌రెడ్డి, ఈ.కిరణ్ కుమార్‌రెడ్డి,కె. అనిల్ రెడ్డి, ఏ.నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వివాహిత అదృశ్యం.. కేసు నమోదు



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జూన్ 14) : వివాహిత అదృశ్యమైన సంఘటన షాద్‌నగర్ పట్టణంలో చోటు చేసుకుంది. ఎస్సై శరత్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని సాంబశివ కాలనీలో నివాసం ఉంటున్న జర్పుల అంభి అనే వివాహిత ఈ నెల 8వ తేది నుంచి కనబడకుండా పోయింది. కుటుంబ సభ్యులు ఎంత వెతికిన ఆచూకీ లక్ష్యం కాకపోవడంతో భర్త రవి నాయక్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శరత్ కుమార్ తెలిపారు. మహిళ ఆచూకీ ఎవరికైనా తెలిస్తే 9849163374, 9182773308 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్సై తెలియజేశారు.